ఆపరేషన్ సిందూర్ విజయాన్ని పురస్కరించుకుని ఆదివారం మంగళగిరిలో నిర్వహించిన తిరంగా యాత్రలో పాల్గొన్న ఎమ్మెల్సీ అనురాధ, పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్ధయ్య, పోతినేని శ్రీనివాస్ తదితరులు –న్యూస్‌టుడే, మంగళగిరి

నేటి నుంచి ఏపీ ఈఏపీ సెట్

■ జిల్లాలో 15 కేంద్రాలు ■ హాజరుకానున్న 25,692 మంది

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: ఇంజినీరింగ్, ఫార్మసీ, అగ్రికల్చర్ కోర్సుల్లో ప్రవేశాలకు సంబంధించి రాష్ట్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో జేఎన్‌టీయూ (కాకినాడ) నిర్వహించే ఏపీ ఈఏపీ సెట్- 2025 సోమవారం నుంచి ప్రారంభంకానుంది. 19, 20 తేదీల్లో ఫార్మసీ, అగ్రికల్చర్, 21 నుంచి 27వ తేదీ వరకు ఇంజినీరింగ్ విద్యార్థులకు పరీక్షలు ఉంటాయని అధికారులు వెల్లడించారు. రెండు సెషన్లుగా జరగనున్న ఈ పరీక్షలు ఉదయం 9 నుంచి 12 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుంచి 5 గంటలకు వరకు నిర్వహించనున్నారు. జిల్లాలో 25,692 మంది విద్యార్థులు ఈ పరీక్షలు రాయనుండగా 15 కేంద్రాలను సిద్ధం చేస్తున్నారు. వీరిలో 21,551 మంది ఇంజినీరింగ్, మిగిలిన వారు ఫార్మసీ, అగ్రికల్చర్ పరీక్షకు హాజరుకానున్నారు. పరీక్షకు ధ్రువపత్రాల పరిశీలన, బయోమెట్రిక్ హాజరు నమోదు చేసుకోవాల్సినందున గంటన్నర ముందుగానే విద్యార్థులు పరీక్ష కేంద్రాల వద్దకు హాజరుకావాలని సూచించారు. పరీక్ష ప్రారంభమైన ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష హాల్‌లోకి అనుమతి ఉండదని అధికారులు తెలిపారు. విద్యార్థులు నిర్దేశించిన ధ్రువపత్రాలతో సమయానికి హాజరు కావాలని సూచించారు.

ఈనాడు అమరావతి
గుంటూరు

ఖజానాకు బిల్లు

● ట్రెజరీలో అక్రమ చెల్లింపులు

● తెనాలి సహాయ కోశాధికారి అప్రమత్తతతో వెలుగులోకి..

ఈనాడు, అమరావతి

ఖజానా కార్యాలయాల్లో అవినీతి రాజ్యమేలుతోంది. అధికారులకు ముడుపులు ముట్టజెబితే చాలు నిబంధనలు పక్కనబెట్టి ప్రభుత్వ ధనాన్ని అక్రమ మార్గంలో దోచి పెడుతున్నారు. గుంటూరు, బాపట్ల, పల్నాడు జిల్లాల పరిధిలోని పలు ఉప ఖజానా కార్యాలయాలు అక్రమాలకు నిలయాలుగా మారాయి. ఇటీవల తెనాలి ట్రెజరీ కార్యాలయానికి ఎంఈవో ఒకరు తన పరిధిలో పనిచేసే సెకండరీ గ్రేడ్ టీచర్ ఒకరికి నిబంధనలకు విరుద్ధంగా పీఆర్‌సీ అరియర్స్, ఇంక్రిమెంట్లు చెల్లించాలని బిల్లు పంపారు. ఈ టీచర్‌తో పాటు నియామకమైన బ్యాచ్‌వారికి నగరం ఉపఖజానా కార్యాలయంలో చెల్లింపులు చేశారంటూ ఆ ఉదంతాన్ని ప్రస్తావించారు. తెనాలి ట్రెజరీ అధికారులను చెల్లింపులు చేయాలని కోరగా ఏటీఓ అభ్యంతరం వ్యక్తం చేశారు. ఆ కార్యాలయంలో చేశారని, అవి చూసి ఇక్కడ చేయలేమని, తాము నిబంధనల ప్రకారం చూసి చేస్తామని బిల్లులిచ్చి వెళ్లాలని సూచించారు.

దొడ్డిదారిన బిల్లులు

నగరం సబ్‌ట్రెజరీలో చేసిన చెల్లింపుల గురించి ఆరా తీయగా అవి అక్రమ చెల్లింపులని ఇప్పటికే ఆడిట్‌లో పేఫిక్సేషన్, ఇంక్రిమెంట్లు ప్రతిదీ తప్పుగా చేశారని గుర్తించారు. ఆ మొత్తాన్ని రికవరీ చేసేలా చర్యలు తీసుకోవాలని నగరం ఎస్‌టీఓను బాపట్ల జిల్లా ట్రెజరీ అధికారి ఆదేశించినట్లు తెలుసుకున్నారు. దొడ్డిదారిన బిల్లులు పొందిన టీచర్ల నుంచి ఆ మొత్తాన్ని రికవరీ చేయాలని, వారికి జీతాల బిల్లులు చేసే నిజాంపట్నం మండల విద్యాశాఖ అధికారికి, బాపట్ల డీఈఓకు లేఖ రాశారు. ఇవి మచ్చుకు మాత్రమే. గుంటూరు జిల్లా ట్రెజరీ కార్యాలయంలో ఈ తరహా చెల్లింపులు గుంటూరు, మేడికొండూరు మండలాల్లో పనిచేసే పలువురు టీచర్లకు చేశారు. మంగళగిరి ఉప ఖజానా కార్యాలయంలో ఈ తరహా అక్రమాలు జరిగాయని నిర్ధారించారు.

★ నగరం ఎస్‌టీఓ చేసిన చెల్లింపులు సరికాదని, ఆడిట్‌లోనూ చెల్లింపులు కుదరవని స్పష్టంగా రిమార్క్సు రాసినా అవేం పట్టించుకోకుండా చెల్లింపులు చేసినట్లు తేల్చారు. రికవరీ చేయాలని మొక్కుబడిగా ఆదేశించి బాపట్ల డీటీఓ మిన్నకుండిపోయారు.

నిగ్గు తేల్చిన ఆడిట్ బృందం

ఈ అక్రమాలను ఆడిటర్ బాలప్రభాకర్‌రెడ్డి, ఎస్‌టీఓ శ్రీనివాసరావు, ఏటీఓ అనురాధ గుర్తించారు. నగరం ట్రెజరీలో అక్రమ చెల్లింపులకు మార్గం సుగమం చేసింది. ఎస్‌టీఓతో పాటు క్లర్క్ ఇద్దరి పాత్ర ఉందని వారు నిగ్గు తేల్చారు. బాపట్ల జిల్లా నిజాంపట్నం మండలంలో పనిచేసే ఎస్‌జీటీ ఒకరు తనతో పాటు ఒకే డీఎస్సీలో ఎస్‌జీటీగా నియామకమైన ఓ టీచర్ అప్రంటీస్ కాలంలోనే 252 రోజులు ఎక్స్‌ట్రార్డినరీ లీవులు పెట్టారని, అయినా ఆమెకు ఎక్కువ జీతం చెల్లింపులు చేస్తున్నారు. తాను సెలవులు పెట్టకపోయినా తనకు మాత్రం పేఫిక్సేషన్, ఇంక్రిమెంట్లు తక్కువగా ఉన్నాయని చేసిన ఫిర్యాదు మేరకు నగరం సబ్‌ట్రెజరీ కార్యాలయంలో చోటుచేసుకున్న అక్రమ చెల్లింపుల వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఇక్కడ నలుగురు టీచర్లకు సుమారు రూ.10 లక్షల దాకా అదనపు చెల్లింపులు చేసినట్లు తెలిసింది. గుంటూరు డీటీఓ కార్యాలయం, మంగళగిరి ఎస్‌టీఓ కార్యాలయాల్లోనే కాదు పల్నాడు జిల్లా నరసరావుపేట, వినుకొండ ట్రెజరీ కార్యాలయాల్లో ఈ అక్రమ చెల్లింపుల వ్యవహారాలు ఉన్నాయని ట్రెజరీ వర్గాల్లోనే గుసగుసలు వినిపిస్తున్నాయి.

ఉద్యానానికి ఊతం.. రైతుకు వరం

వంద శాతం రాయితీతో పండ్ల మొక్కలు

ఫిరంగిపురం: మునగపాడులో పండ్ల తోటల పథకం కింద సాగు చేసిన తోటలో కాయలు కోస్తున్న లబ్ధిదారులు

ఈనాడు–అమరావతి

వ్యవసాయ పంటలతో పోల్చితే ఉద్యాన పంటల ద్వారా రైతులకు ఎక్కువ ఆదాయం సమకూరుతోంది. దీనిని గుర్తించిన కూటమి ప్రభుత్వం పండ్ల తోటల విస్తీర్ణాన్ని పెంచడానికి ఉపాధి హామీ పథకంలో వంద శాతం రాయితీతో ప్రోత్సాహం అందిస్తోంది. పండ్ల మొక్కల పంపిణీతో పాటు మూడేళ్ల పాటు నిర్వహణ, నీటి సరఫరా, కాపలా, మందులు, ఎరువులకు అయ్యే మొత్తాన్ని కూడా అందజేస్తుంది. మామిడి మొక్కలు నాటితే ఎకరాకు సగటున ఏడాదికి రూ.50వేల వరకు రాయితీ సొమ్ము అందుతుంది. ఇలా మూడేళ్ల పాటు కొనసాగుతుంది. ఐదెకరాల్లోపు సాగుభూమి ఉన్న సన్న, చిన్నకారు రైతులు అర్హులు. గ్రామంలో క్షేత్రసహాయకుడిని సంప్రదిస్తే పండ్లతోటల పెంపకానికి సంబంధించిన సమగ్ర వివరాలు తెలియజేసి దరఖాస్తు చేయిస్తారు. గుంటూరు జిల్లాలో 500 ఎకరాలు లక్ష్యంగా నిర్దేశించుకున్నారు. మెట్ట భూముల్లో పండ్ల తోటల సాగుకు జిల్లాలో అనుకూలమైన పరిస్థితులు ఉన్నందున ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని డ్వామా, ఉద్యానశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించి దరఖాస్తు చేయిస్తున్నారు.

మునగ సాగుకు సాయం

పండ్ల తోటల పథకంలో భాగంగా 25 రకాల పండ్ల మొక్కలను రైతులు ఎంపిక చేసుకునే వెసులుబాటు ఉంది. ఇందులో మునగ మొక్కలు వంద శాతం రాయితీపై సరఫరా చేయడంతో పాటు రెండేళ్ల పాటు నిర్వహణకు నిధులు మంజూరు చేస్తారు. మునగకాయలు, ఆకుకు మార్కెట్‌లో డిమాండ్ ఉండడంతో సన్న, చిన్నకారు రైతులకు ఎంతో ఉపయోగకరం. మొక్కలు సాగు చేసిన మూడు నెలల తర్వాత ఉత్పత్తి ప్రారంభమై మూడేళ్ల పాటు నిరంతరం ఆదాయం లభిస్తుంది. గుంటూరు గ్రామీణ మండలం దాసుపాలెం గ్రామానికి చెందిన రైతు మునగ సాగుచేసి రోజువారీగా ఆదాయం పొందుతున్నారు. గుంటూరు నగరంతో పాటు మున్సిపల్ పట్టణాలకు సమీపంలో ఉన్న గ్రామాల సన్న, చిన్నకారు రైతులకు మునగ సాగు ఎంతగానో ఉపయోగపడుతుందని ఉద్యానశాఖ అధికారులు సూచిస్తున్నారు. వ్యాపారులు ఇంటి వద్దకు వచ్చి కొనుగోలు చేస్తుండడంతో రైతులకు సాగు లాభదాయకంగా ఉంటోంది. పూలు, పండ్లతోటల సాగుకు సాయం అందిస్తున్నందున అర్హులందరూ ఉపయోగించుకోవాలని జిల్లా నీటియాజమాన్య సంస్థ సంచాలకులు శంకర్ తెలిపారు. జిల్లాకు 500 ఎకరాలు లక్ష్యం నిర్దేశించినా రైతులు ముందుకొస్తే లక్ష్యానికి మించి పండ్లతోటల విస్తరణకు సహకారం అందిస్తామన్నారు. సన్న, చిన్నకారు రైతులకు ఈ పథకం ఎంతో ప్రయోజనకరంగా ఉందని, మూడేళ్ల పాటు నిర్వహణకు కూడా నిధులు మంజూరుచేస్తున్నామని, ఈఅవకాశాన్ని అందిపుచ్చుకునేలా రైతులకు అవగాహన కల్పిస్తున్నామన్నారు. దాసుపాలెంలో రైతు ఒకరు మునగ సాగు చేసి రోజుకు రూ.2వేల చొప్పున ఆదాయం పొందుతున్నారని వివరించారు.

పట్టాభిరాముడినీ వదల్లేదంతే..!

■ అడంగల్‌లో మార్చేసి 3.03 ఎకరాల ఆక్రమణ

■ కనీసం రూ.5 కోట్లకు పైగా మార్కెట్ విలువ

“విజయవాడ దుర్గగుడి దత్తత దేవాలయమైన... గుంటూరు జిల్లా కొలనుకొండ పట్టాభిరామస్వామికి చెందిన రూ. కోట్ల విలువైన భూములు కబ్జా కోరల్లో చిక్కుకున్నాయి. దుర్గగుడికి చెందిన ఈ దత్తత ఆలయానికి గుంటూరు జిల్లా మంగళగిరి మండలం నూతక్కిలో ఉన్న 3.03 ఎకరాలను అక్రమార్కులు కబ్జా చేశారు. అడంగల్‌లో పేర్లు మార్చేసి పాగా వేశారు. కొందరు సిబ్బంది సహకారం ఉండడంతో.. అక్రమార్కుల పేరుతో పట్టాదారు పాసు పుస్తకాలు సైతం జారీ అయ్యాయి.”

“ప్రస్తుతం మార్కెట్ ధర ప్రకారం ఈ భూములు కనీసం రూ.5 కోట్లకు పైగా ధర పలుకుతున్నాయి. తిరిగి తమ భూములను ఇప్పించాలని చాలాకాలం కిందటే దుర్గగుడి అధికారులు రెవెన్యూకు దరఖాస్తు చేశారు. దీంతో సర్వే చేసి.. నివేదికను కూడా ఎనిమిది నెలల కిందటే.. నూతక్కి సర్వేయర్ ఉన్నతాధికారులకు పంపారు. కానీ.. మంగళగిరి తహసీల్దారు కార్యాలయాన్ని దాటి ఈ దస్త్రం బయటకు రాకుండా నెలలుగా మూలుగుతోంది.”

దేవుడి మాన్యమని అన్ని ఆధారాలున్నా..

నూతక్కిలో సర్వే నంబరు 238-2లో ఉన్న ఈ భూములు కొలనుకొండ పట్టాభిరామస్వామి ఆలయానివేనని, అడంగల్‌లో పేర్లను మార్చేసి కబ్జా చేశారని రెవెన్యూ అధికారుల సర్వేలో స్పష్టంగా గుర్తించారు. దేవస్థానానికి చెందిన అర్చకుడి కింద ఈ భూమి ఉండేది. దేవాదాయ శాఖకు చెందిన 43 రిజిస్టర్‌లోనూ నమోదై ఉన్నాయి. దాతలు ఆలయానికి వీటిని ఇచ్చినట్లు దస్తావేజులు ఉన్నాయి. అయినా.. రెవెన్యూ అధికారులు నెలలుగా ఎందుకు చర్యలు తీసుకోకుండా జాప్యం చేస్తున్నారనేది.. అనుమానాలకు తావిస్తోంది.

కొలనుకొండ పట్టాభిరామ స్వామి ఆలయం

ప్రైవేటు వ్యక్తులు అనుభవిస్తుంటే.. దుర్గగుడి నుంచి కేవలం ఓ దరఖాస్తు పడేసి. . వదిలేయడంపైనా అనుమానాలు వెల్లువెత్తుతున్నాయి.

పక్కాగా ఎంతనేది తేల్చినా..

సర్వే నంబరు 238-2లో ఉన్న 3.03 ఎకరాల ఆలయ భూమిని.. ముక్కలుగా చేసి అడంగల్‌లో మొత్తం ఆరుగురి పేర్లపైకి మార్చేసుకున్నట్లు రెవెన్యూ అధికారులు సర్వేలో తేల్చారు. కళ్లం నాగమల్లేశ్వరి 0.705 ఎకరాలు, భీమిరెడ్డి శ్రీనివాసరెడ్డి 0.925 ఎకరాలు, భీమిరెడ్డి శివనాగిరెడ్డి 0.925 ఎకరాలు, అనుముల చంద్రశేఖర్‌రెడ్డి, బుర్రా బిందుప్రియ, అనుముల శంకర్‌రెడ్డి ముగ్గురికి కలిపి 0.475 ఎకరాలు మార్చుకున్నట్లు నూతక్కి గ్రామ సర్వేయర్ చేసిన సర్వేలో తేలిందని ఉన్నతాధికారులకు నివేదిక సమర్పించారు. ప్రస్తుతం ఈ సర్వే నివేదిక ఆధారంగా.. అడంగల్‌లో వీరి పేర్లు, పట్టాదారు పాసుపుస్తకాలను రద్దు చేయాలి. తిరిగి దేవస్థానం పేరుతో మార్చాలి. కానీ.. ఇవేవీ చేయకపోవడంతో.. మంగళగిరి తహసీల్దారు కార్యాలయంలోనే ఎనిమిది నెలలుగా దస్త్రం మూలుగుతోంది. గత ఏడాది ఆగస్టులో సర్వే చేపట్టారు. ఆ తర్వాత నుంచి ఏ చర్యలూ చేపట్టకుండా చోద్యం చూస్తున్నారు.

దుర్గగుడి నుంచి పట్టించుకున్న వారేరీ...

ఆలయ భూములు కబ్జాకు గురయ్యాయనీ, తిరిగి వాటిని తమకు వెనక్కి ఇచ్చేలా పట్టాదారు పాసుపుస్తకాలు జారీ చేయాలని.. దుర్గగుడి సూపరింటెండెంట్‌గా ఉన్న నగేష్ గతంలో రెవెన్యూ శాఖకు దరఖాస్తు చేశారు. ఆ తర్వాత దుర్గగుడి నుంచి కూడా పెద్దగా ప్రయత్నం చేసింది లేదు. దత్తత ఆలయానికి చెందిన రూ. కోట్ల విలువైన భూములను దర్జాగా కబ్జా చేసి

– ఈనాడు, అమరావతి

సైనికుల వెంటే మనమంతా

సైనికుడి విగ్రహం వద్ద భారత్ మాతాకీ జై నినాదాలు చేస్తున్న మంత్రి మనోహర్, నన్నపనేని రాజకుమారి తదితరులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: ఆపరేషన్ సిందూర్‌లో వీరోచితంగా పోరాడిన త్రివిధ దళాలను అభినందిస్తూ, అమర వీరులకు నివాళులు అర్పిస్తూ తెనాలిలోని కాటూరి ఆర్ట్ గ్యాలరీలో ఆదివారం నిర్వహించిన 'జై జవాన్' కార్యక్రమానికి మంత్రి నాదెండ్ల మనోహర్, రాష్ట్ర మహిళా కమిషన్ మాజీ ఛైర్‌పర్సన్ నన్నపనేని రాజకుమారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జవాన్ ఇనుప, భరతమాత, ఛత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహాలను, జాతీయ జెండాను ఆవిష్కరించారు. జవాన్ విగ్రహానికి క్షీర, పూలాభిషేకం చేశారు. భారత్ మాతాకీ జై, జై జవాన్ అంటూ నినదించారు. ఈ సందర్భంగా మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ సిందూర్ ఆపరేషన్‌లో మన దళాల పోరాటం స్ఫూర్తిదాయమకని, ప్రధాని మోదీ తీసుకున్న దృఢ నిర్ణయాలను దేశమంతా ఒక్క తాటిపై నిలిచి మద్దతు ఇచ్చిందన్నారు. శిల్పులు కాటూరి వెంకటేశ్వరరావు, రవిచంద్ర, శ్రీహర్ష తమ కళ ద్వారా దేశభక్తిని చాటి తెనాలి ఖ్యాతికి మరింత వన్నె తెచ్చారని ప్రశంసించారు. తొలుత కాటూరి వెంకటేశ్వరరావు, కొండమ్మ దంపతులు జవాన్ విగ్రహానికి సిందూర తిలకం దిద్ది క్షీరాభిషేకం చేశారు. డీఎస్పీ జనార్దనరావు, అయినాల మల్లేశ్వరరావు, సాంబశివరావు, ఉమామహేశ్వరరావు, కొండారెడ్డి, వెంకటేశ్వర్లు, కూటమి పార్టీల నాయకులు పాల్గొన్నారు.

జిల్లాలో సగటున 4.6 మి.మీ. వర్షపాతం

కలెక్టరేట్, న్యూస్‌టుడే: జిల్లాలో శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు సగటున 4.6 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. అత్యధికంగా ఫిరంగిపురం మండలంలో 18.4 మిల్లీమీటర్లు వర్షపాతం నమోదుకాగా, కొల్లిపర 11.6, దుగ్గిరాల 9.2, తెనాలి 8.4, చేబ్రోలు 6.6, తాడేపల్లి 5.6, వట్టిచెరుకూరు 5.2, గుంటూరు పశ్చిమ 4.2, ప్రత్తిపాడు 4.2, మంగళగిరి 3.4, పెదకాకాని 3, పొన్నూరు 2, గుంటూరు తూర్పులో 1.8 మిల్లీమీటర్ల వర్షం పడింది.

నందిగం సురేష్.. ఎత్తుగడ చిత్తు!

● గేటుకు తాళం.. వెనుక నుంచి బోటులో పరారీకి ప్రణాళిక

● రెండు వైపుల నుంచి పోలీసుల రాకతో దొరికిపోయి..

ఈనాడు, అమరావతి

తెదేపా కార్యకర్తపై దాడి కేసులో ఏ-1గా ఉన్న వైకాపా నాయకుడు, మాజీ ఎంపీ నందిగం సురేష్ తుళ్లూరు పోలీసుల కళ్లుగప్పి పరారవ్వాలనుకున్నారు. కానీ పోలీసులు ఆయన్ని చాకచక్యంగా అదుపులోకి తీసుకున్నారు. ఇంట్లో నుంచి నది గుండా విజయవాడ వైపు బోటులో వెళ్లడానికి సిద్ధం చేసుకోగా పోలీసులు వలపన్ని అదుపులోకి తీసుకోవడంతో కంగుతిన్నారు.

★ ఉద్దండరాయునిపాలెంలో శనివారం రాత్రి తన బంధువైన తెదేపా కార్యకర్త ఇసుకపల్లి కృష్ణ(40) పై సోదరుడు వెంకట్‌తో కలిసి సురేష్ విచక్షణారహితంగా దాడికి పాల్పడడంతో తీవ్రగాయాలపాలైన బాధితుడు ఎయిమ్స్‌లో చేరారు. దీంతో అప్రమత్తమైన నందిగం సురేష్ తన ఇంటిపైకి దాడికి వచ్చారని ముందుగానే భార్య బేబీని తుళ్లూరు స్టేషన్‌కు పంపి ఫిర్యాదు చేయించారు. ఫిర్యాదు చేసినట్లు రసీదు తీసుకున్నారు. పట్టుబట్టి రసీదు తీసుకోగానే పోలీసులు అప్రమత్తమయ్యారు. ఆ రాత్రివేళ నుంచే సురేష్ కదలికలపై కన్నేశారు. ఆయన లంకలో కొత్తగా నిర్మించుకున్న మూడంతస్తుల ఇంట్లో ఉన్నాడని నిర్ధారించుకుని అక్కడకు వెళ్లేందుకు అర్ధరాత్రి వేళ సిద్ధమయ్యారు. కొందరు యూనిఫాంలో, మరికొందరు పోలీసులు మఫ్టీలో లంకలో ఉన్న ఇంటికి చేరుకున్నారు. సురేష్ తన ఇంటి ప్రధాన గేటుకు తాళం వేసి ఉంచారు. ఇలాగైతే పోలీసులు వెనుదిరుగుతారని భావించారు. ప్రధాన గేటు నుంచి ఇంటి లోపలికి సుమారు 200 మీటర్లు దూరం ఉంది. అక్కడ లోపల ఎవరూ కనిపించరు. దీంతో కొంతమంది పోలీసులు ముందు వైపు నుంచి గేటును నెట్టుకుని వెళ్లారు. మరికొందరు ఇంటి వెనుక వైపు ఉన్న కెనాల్ మార్గం నుంచి లోపలికి వెళ్లారు. ముందు నుంచి పోలీసులు ప్రవేశిస్తే వెనుక వైపు కెనాల్ నుంచి నదిలోకి బోటు ద్వారా ప్రవేశించి విజయవాడకు చేరుకునేలా ఏర్పాట్లు చేసుకున్నారు. వెనుక నుంచి కొందరు పోలీసులు ప్రవేశించడంతో ఎటూ కదల్లేని పరిస్థితి అయింది. అప్పటికే ఇంట్లో సురేష్‌తో పాటు కుటుంబీకులు, బంధువులు, అనుయాయులు తిష్ఠ వేశారు. వారందరిని ఛేదించుకుని సురేష్‌ను బయటకు తీసుకొచ్చి పోలీసు జీపులో స్టేషన్‌కు తరలించారు. ఒకే ఊరు, ఒకే సామాజికవర్గం, ఆపై బంధువు.. తాను చేసిన దౌర్జన్యంపై ఫిర్యాదు చేయడనే భ్రమలో ఉంటూనే సురేష్ మరోవైపు పరారయ్యేందుకు ఎత్తుగడ వేశారని పోలీసులు నిర్ధారించుకుని పక్కా సమాచారంతో పట్టుకున్నారు.

అంతా నేరమయం

★ సురేష్ నేరాల చిట్టా అంతా ఇంతా కాదు. ఆయనపై హత్యలు, హత్యాయత్నం, దాడులు.. దౌర్జన్యాలు, దందాలు, బెదిరింపుల కేసులే 12 ఉన్నాయంటే ఆయన నేరచరిత్ర ఊహించుకోవచ్చు. ★ 2019లో అనూహ్యంగా ఎంపీ అయిన నందిగం సురేష్ అధికారమే అండగా రెచ్చిపోయారు. ఎంపీ అయిన తొలినాళ్లలో అర్ధరాత్రి పూట విజయవాడ నుంచి వస్తున్న తన అనుయాయులను కృష్ణలంక పోలీసులు ఆపి విచారిస్తున్న విషయం తెలుసుకుని అర్ధరాత్రి వేళ స్టేషన్‌కు వెళ్లి అప్పట్లో తన అనుయాయులను బలవంతంగా విడిపించుకొచ్చారు. ★ సూర్యలంక బీచ్‌లో పర్యాటకులను అనుయాయులతో బెదిరింపులకు గురిచేయగా వారిపై కేసుల్లేకుండా చూసుకున్నారు.

నేటి నుంచి రైల్వే గేటు మూసివేత

గుంటూరు రైల్వే : మంగళగిరి-కృష్ణా కెనాల్ స్టేషన్ల మధ్య అత్యవసరంగా రహదారి మరమ్మతులు చేయాల్సి ఉన్నందున ఈ నెల 19 నుంచి 22 వరకు రైల్వే గేటు(ఎల్‌సీ 17)ను మూసివేస్తున్నట్లు మండల రైల్వే అధికారి తెలిపారు. ఈ మార్గంలో వెళ్లే ట్రాఫిక్‌ను ఆర్‌యూబీ ద్వారా వెళ్లేలా ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు.

సజావుగా జేఈఈ అడ్వాన్స్‌డ్

గుంటూరు విద్య : ఐఐటీల్లో ప్రవేశాలకు సంబంధించి ఎన్‌టీఏ నిర్వహించే జాతీయస్థాయి జేఈఈ అడ్వాన్స్‌డ్ ఆదివారం ఆన్‌లైన్ విధానంలో జిల్లాలో సజావుగా జరిగింది. జనవరి, ఏప్రిల్‌లో జరిగిన జేఈఈ మెయిన్‌లో అర్హత సాధించిన విద్యార్థులు ఈ పరీక్షకు హాజరయ్యారు. గుంటూరు, పల్నాడు జిల్లాల్లో 8కేంద్రాల్లో ఉదయం 9 నుంచి 12 వరకు, మధ్యాహ్నం 2.30 నుంచి 5.30 వరకు పరీక్ష నిర్వహించారు.

భూములివ్వడం గౌరవంగా భావిస్తాం

రాజధానికి రెండో విడత భూ సమీకరణకు ముందుకొచ్చిన రైతులు

బలుసుపాడు, కంభంపాడులో గ్రామ సభల నిర్వహణ

ఈనాడు డిజిటల్ – నరసరావు పేట, న్యూస్‌టుడే – పెదకూరపాడు: రాజధానికి రెండో విడత భూసమీకరణకు రైతులు స్వచ్ఛందంగా ముందుకొస్తున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబుపై నమ్మకంతో అభివృద్ధి కోసం భూములు ఇస్తున్నామని అన్నదాతలు అంగీకారం తెలుపుతున్నారు. రాజధానికి భూములివ్వడం గౌరవంగా భావిస్తున్నామన్నారు. ఆదివారం పెదకూరపాడు మండలంలో బలుసుపాడు, కంభంపాడు గ్రామాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. భూ సమీకరణ చేపట్టే అవుటర్ రింగ్ రోడ్డు ఈ గ్రామాలకు సమీపంలో వెళ్లబోతుంది. దీంతో ఈ మండలం రాజధాని ప్రాంతానికి సులువుగా అనుసంధానం కానుంది. భూ సమీకరణ విషయమై తమ సందేహాలను ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ దృష్టికి తీసుకెళ్లి, పరిష్కరించేలా కోరుతూ భూములివ్వడానికి ఆమోదం తెలిపారు. తాము రాజధాని అభివృద్ధిలో భాగమవుతామని ఎమ్మెల్యేకు సభలోనే పాసు పుస్తకాల నకళ్లు అందించారు. రైతుల త్యాగాలు రాజధాని అభివృద్ధికి బాటలు పరుస్తాయని, స్థానికంగా యువతకు ఉద్యోగ ఉపాధితో పాటు పెదకూరపాడు పారిశ్రామికంగా అభివృద్ధి చెందుతుందని ఎమ్మెల్యే ఈ సందర్భంగా అన్నారు. పాసు పుస్తకాల నకళ్లు అందించిన రైతులకు ఎమ్మెల్యే గ్రామ సభలో సన్మానం చేశారు.

రైతును సన్మానిస్తున్న ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

గ్రామం	రైతులు	భూములు (ఎకరాల్లో)
బలుసుపాడు	1671	2742
కంభంపాడు	965	1843

స్థానికంగానే యువతకు ఉపాధి కల్పించాలి

మా ఊరులో చదువుకున్న యువత 200 మంది వరకు ఉన్నాం. హైదరాబాద్ వెళ్లి ఉద్యోగాలు చేయాల్సి వస్తోంది. రాజధానిలో సాఫ్ట్‌వేర్ కంపెనీలు తీసుకొస్తే ఇక్కడే సెటిల్ అవుతాం. హైదరాబాద్‌లో ఉండడానికి నెలకు రూ.10వేల నుంచి రూ. 20 వేలు ఖర్చు అవుతుంది. సాఫ్ట్‌వేర్ కంపెనీలు ఇక్కడికి వస్తే బాగుంటుంది. మేమంతా భూసమీకరణకు భూములిస్తున్నాం. స్థానిక యువతకు ఉపాధి చూపాలి. - తాడిబోయిన హరికృష్ణ, బలుసుపాడు

ఈ ఏడాది సాగు చేసుకోవాలా? వద్దా?

మాకు నర్సరీ ఉంది. పొలాలు తీసుకుంటే రాజధాని నిర్మాణం ఎప్పుడు మొదలు పెడతారు. ఈ సంవత్సరానికి వ్యవసాయం చేసుకోవచ్చా.. లేదా.. కౌలు ఎప్పటి నుంచి ఇస్తారు? రాజధానికి పొలాలు ఇచ్చిన వారికి ఉద్యోగ భద్రత కల్పించాలి.

- గుమ్మడి ఉషారాణి, బలుసుపాడు

బంగారానికి బదులు గిల్టు నగలు ఇచ్చి మోసం

చేబ్రోలు, న్యూస్‌టుడే: తక్కువ ధరకే బంగారం ఇస్తామని మోసం చేసి గిల్టు నగలు చేతిలో పెట్టి నగదుతో పరారైన ఘటన ఇది. చేబ్రోలు ఎస్సై వెంకట కృష్ణ కథనం ప్రకారం.. . తెనాలికి చెందిన ఇస్మాయిల్ బంగారు ఆభరణాలు తయారీ చేస్తుంటారు. నాలుగు రోజుల కిందట ఓ మహిళ ఫోన్ చేసి తన పేరు విజయలక్ష్మీ అని, తన దగ్గర పాత బంగారం ఉందని, వైద్య పరీక్షలకు నగదు కావాల్సిఉన్నందున అమ్ముతున్నానని, కావాలంటే నారాకోడూరులోని ఓ హోటల్ దగ్గర ఉన్నామని తెలిపింది. దీంతో ఇస్మాయిల్, అతని మిత్రుడు కలిసి నారాకోడూరు వచ్చి బంగారం చూసుకుని తన వద్ద అంత నగదు లేదని వెళ్లిపోయారు. మరలా శనివారం ఇస్మాయిల్, అతని మిత్రుడు కలిసి నగదు పోగుచేసుకుని ఆమెకు ఫోన్‌చేయగా నారాకోడూరు-బుడంపాడు గ్రామాల మధ్యకు రావాలని సూచించడంతో వారు అక్కడకు చేరుకున్నారు. ఆమెతో పాటు మరో ఇద్దరు వ్యక్తులు కారుతో అక్కడ ఉన్నారు. ఇస్మాయిల్ బంగారం తూకం వేయగా 125 గ్రాములు ఉండగా రూ.8 లక్షలకు బేరం కుదుర్చుకున్నారు. బంగారం అక్కడే ఉంచి నగదు లెక్కపెట్టే లోపు అసలు బంగారం స్థానంలో గిల్టు నగలు ఉంచింది. నగదు తీసుకుని వారు వెళ్లి పోయిన తరవాత చూసుకోగా గిల్టు నగలు ఉండడంతో తాము మోసపోయామని గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.



REMEMBERING
SUNKARA
SAMBASIVA RAO GARU
ON HIS
4th DEATH ANNIVERSARY

SIVA MEDICAL SYSTEMS
ANNAPURNA DE ROYAL
Guntur

(c) eenadu

గుంతల దారి.. గంతులే మరి

ప్రత్తిపాడు నుంచి జాతీయ రహదారి చేరుకునే ప్రధాన చినకొండ్రుపాడు రహదారి గుంతలమయంగా మారడంతో రాకపోకలు సాగించేందుకు ప్రయాణికులు నిత్యం నరకయాతన పడుతున్నారు. చినకొండ్రుపాడు పత్తిపాడు మీదుగా వంగిపురం వరకు గత వైకాపా ప్రభుత్వ హయాంలో 2020లో రూ.14 కోట్ల నిధులు మంజూరయ్యాయి. కొంతమేర పనులు చేశాక.. వైకాపా ప్రభుత్వం గుత్తేదారుడికి బిల్లులు చెల్లించకపోవడంతో మిగిలిన రోడ్డు నిర్మాణాన్ని నిలిపేశాడు. అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం బిల్లులు చెల్లించడంతో కొంత రహదారి పనులు చేశారు. మరోవైపు చినకొండ్రుపాడు నుంచి ప్రత్తిపాడు మధ్య 5 కిలోమీటర్ల రహదారి శిథిల వంతెనను వదిలేశారు. వర్షం కురిస్తే గుంతల్లో నీరు నిలిచి ద్విచక్రవాహన చోదకులు ప్రమాదాలబారిన పడుతున్నారు.

రాయపాటివారిపాలెం వద్ద గుంతలు తేలి..

నడింపాలెం సమీపంలో శిథిల వంతెన

- ఈనాడు గుంటూరు

రాజధాని కోసం.. మొక్కలు సిద్ధం

రాష్ట్రవ్యాప్తంగా కోటి మొక్కలు నాటాలన్న లక్ష్యానికి తగ్గట్టుగా అటవీశాఖ నర్సరీల్లో వివిధ రకాల మొక్కలను అందుబాటులోకి తీసుకొస్తున్నారు. ప్రతీ మండలంలో లక్షకుపైగా నాటనున్నారు. అంతకుముందు వైకాపా ప్రభుత్వ హయాంలో నర్సరీల్లో మొక్కల పెంపకమే కానరాలేదు. కూటమి ప్రభుత్వం వచ్చాక నర్సరీలపై ప్రత్యేకంగా దృష్టి పెట్టింది. గుంటూరు రేంజి పరిధిలోని పేరేచర్ల నర్సరీలో 14 రకాలకు సంబంధించి 2 లక్షల మొక్కలను పెంచుతున్నారు. వీటిలో బాదం, ఉసిరి, రావి, అవిసె, గన్నేరు, మర్రి వంటివి ఉన్నాయి. మూడు మీటర్ల మేర పెరిగాక వర్షాలు వచ్చిన వెంటనే రాజధాని అమరావతిలోని కార్యాలయాలు, ప్రధాన రహదారుల వెంట నాటనున్నారు. మిగిలినవి మేడికొండూరు మండలంలోని ప్రతి గ్రామానికి ఉచితంగా పంపిణీ చేస్తామని గుంటూరు ఫారెస్ట్ రేంజి అధికారి పోతురాజు తెలిపారు. - ఈనాడు, గుంటూరు

పేరేచర్ల నర్సరీలో మొక్కలు

తుళ్లూరు పోలీస్‌స్టేషన్ వద్ద పటిష్ఠ భద్రత

వైకాపా నాయకులు స్టేషన్ వైపు వెళ్లకుండా అడ్డుగా నిలుచున్న పోలీసులు

తుళ్లూరు, న్యూస్‌టుడే: తెదేపా కార్యకర్త ఇసుకపల్లి కృష్ణ (అలియాస్ రాజు)పై దాడి చేసి కొట్టిన ఘటనలో వైకాపా మాజీ ఎంపీ నందిగం సురేష్‌ను ఆదివారం తుళ్లూరు పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నేపథ్యంలో వైకాపా తాడికొండ నియోజకవర్గ ఇన్‌ఛార్జి వజ్రబాబు మండలానికి చెందిన నాయకులతో కలిసి తుళ్లూరు పోలీస్‌స్టేషన్ వద్దకు చేరుకోవడంతో పోలీసులు వారిని అడ్డుకున్నారు. కొద్దిసేపటికి అక్కడకు చేరుకున్న జిల్లా వైకాపా అధ్యక్షుడు అంబటి రాంబాబును సైతం స్టేషన్ లోపలికి అనుమతించకపోవడంతో..సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించి వెనుదిరిగారు. ఈ నేపథ్యంలో స్టేషన్ వద్ద పోలీసులు పటిష్ఠ భద్రత ఏర్పాటు చేశారు. సోమవారం ఉదయం సురేష్‌ను కోర్టులో హాజరుపరచనున్నట్లు తుళ్లూరు డీఎస్పీ మురళీకృష్ణ తెలిపారు. కూటమి ప్రభుత్వం కక్షపూరితంగా వ్యవహరిస్తోందని వజ్రబాబు ఆరోపించారు.

అక్రమార్కుల గుండెల్లో రైళ్లు

బాధ్యులపై చర్యలతో చర్చోపచర్చలు

ఈనాడు, అమరావతి

గుంటూరు మిర్చి యార్డులో వైకాపా పాలన ఐదేళ్లలో అనేక అక్రమాలు చోటుచేసుకుని ప్రభుత్వాదాయానికి రూ.వందల కోట్లు గండిపడినట్లు విజిలెన్స్ విభాగం నిర్ధారించింది. నివేదికను పరిశీలించిన ప్రభుత్వం బాధ్యులైన 18 మందికి వివిధ ఆర్టికల్స్ కింద ఛార్జి మెమోలు జారీ చేసి సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. దీని ప్రకారం బాధ్యులపై క్రమశిక్షణ చర్యలతో పాటు జరిమానా విధించే అవకాశం ఉంది. గతంలో ఎన్నడూ లేనివిధంగా యార్డులో అక్రమాలపై విచారణ జరపడంతో పాటు అక్రమార్కులపై చర్యలకు ఉపక్రమించడంతో ఆయా ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. ఏ ఇద్దరు ఉద్యోగులు కలిసినా ఛార్జి మెమోలు, ప్రభుత్వ చర్యలపైనే చర్చించుకుంటున్నారు.

2017లో ఈ-నామ్ విధానం అమలులోకి వచ్చినా పకడ్బందీగా అమలు చేయడంలో ఇప్పటికీ సఫలీకృతం కాలేకపోతున్నారు. రూ.వేల కోట్ల లావాదేవీలు జరిగే గుంటూరు మిర్చి యార్డులో కొందరు వ్యాపారులు సహకరించకపోవడం, ఇంకొందరు ఉద్యోగుల లోపాయికారీ ఒప్పందాలు, సాంకేతిక సమస్యలతో ఎప్పటికప్పుడు నామమాత్రంగా అమలు చేస్తున్నారు. దీంతో యార్డులోకి ఎన్ని బస్తాలు వస్తున్నాయి? ఎన్ని బిడ్డింగ్ అవుతున్నాయి? ఎన్ని బయటికి వెళ్తున్నాయన్న లెక్కలు పక్కాగా నమోదు కావడం లేదు. యార్డులోకి వచ్చిన ప్రతి బస్తాకు మార్కెట్ సెస్సు ఒక శాతం, జీఎస్టీ 5 శాతం చెల్లించాల్సి ఉన్నప్పటికీ కొన్ని వేల బస్తాలు లెక్కలోకి రాకుండా యార్డు నుంచి బయటికి వెళ్లిపోతున్నాయి. దీనివల్ల ప్రభుత్వాదాయానికి భారీగా గండిపడుతోంది. ఇది బహిరంగ రహస్యమే అయినా యార్డు యంత్రాంగం నుంచి ఉన్నతాధికారుల వరకు పట్టించుకున్న పాపాన పోలేదు. వైకాపా ఐదేళ్ల కాలంలో చేసిన అక్రమాలు ఇప్పుడు బాధ్యులకు సంకటంగా మారాయి.

పారదర్శకత ఏదీ..?

గుంటూరు మిర్చి యార్డులో రోజువారీగా రూ.కోట్ల లావాదేవీలు జరుగుతున్నందున అక్రమాలు జరగడానికి అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. లైసెన్సుల మంజూరు, రెన్యువల్, వ్యాపారులకు ప్లాట్ల కేటాయింపు, జీరో, కటింగ్ వంటి వ్యవహారాలు ఇక్కడ అత్యంత కీలకం. వీటిని పారదర్శకంగా అమలు చేయడానికి ఎప్పటికప్పుడు అనేక ప్రణాళికలు రూపొందిస్తున్నా ఆచరణలో పకడ్బందీగా చేయడంలో విఫలమవుతున్నారు. వివిధ కమిటీలు వేసుకుని అమలు చేయాల్సిన తరుణంలో రాజకీయ కారణాలు, కొందరు అధికారుల లోపాయికారీ ఒప్పందాలు, కొందరి వ్యాపారుల స్వార్థం కలిసి నిబంధనలు అమలు కాకుండా అడ్డుకుంటున్నారు. మొత్తం వ్యవహారాలు డబ్బుతో ముడిపడి ఉండడం, రాజకీయ నాయకుల ప్రమేయం ఎక్కువగా ఉండడంతో ఇక్కడ అక్రమాలు చోటుచేసుకుంటూనే ఉన్నాయి. ఈ క్రమంలో వైకాపా హయాంలో నిబంధనల ఉల్లంఘన, అక్రమాలకు పాల్పడి ప్రభుత్వాదాయానికి గండికొట్టడం, ఇష్టారాజ్యంగా నిర్ణయాలు తీసుకుని అమలు చేయడం వల్ల పెద్దఎత్తున యార్డుకు నష్టం వాటిల్లింది. వీటిన్నిటిపై విచారణకు ఆదేశించిన ప్రభుత్వం బాధ్యులపై చర్యలకు ఉపక్రమించడంతో అక్రమార్కుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయి.

ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేద్దాం

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: సమష్టిగా అన్ని వర్గాలు చేయిచేయి కలిపి 2030 నాటికి జిల్లాలో హెచ్‌ఐవీ/ఎయిడ్స్ నిర్మూలనకు కృషి చేద్దామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విజయలక్ష్మి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ ఎయిడ్స్ దీప స్మృత్యంజలి దినం సందర్భంగా హిందూ కళాశాల కూడలి నుంచి డీఎంహెచ్‌వో కార్యాలయం వరకు ఆదివారం రాత్రి ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ భవిష్యత్తు తరాల వారికి హెచ్‌ఐవీ సోకకూడదనే లక్ష్యంతో పెద్దఎత్తున అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. హెచ్‌ఐవీ/ఎయిడ్స్‌తో చికిత్స పొందుతూ మరణించిన వారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ వారి కుటుంబాలకు మేమున్నామనే భరోసా ఇవ్వాలని సూచించారు. సమావేశంలో జిల్లా లెప్రసీ, ఎయిడ్స్, టీబీ అధికారి శ్రీనివాసులు, సూపర్‌వైజర్ వీరాస్వామి, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

ప్రదర్శనలో పాల్గొన్న డీఎంహెచ్‌వో విజయలక్ష్మి తదితరులు

21న డీఈవో కార్యాలయం ముట్టడి

ఐక్యపోరాటానికి సంఘీభావం ప్రకటిస్తున్న ఉపాధ్యాయ సంఘాల నాయకులు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: విద్యారంగంలో రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న అసంబద్ధ విధానాలకు వ్యతిరేకంగా ఈనెల 21వ తేదీన జిల్లా విద్యా శాఖ కార్యాలయం ముట్టడించనున్నట్లు ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకులు తెలిపారు. నగరంపాలెం ఏపీటీఎఫ్ కార్యాలయంలో ఆదివారం ఉపాధ్యాయ సంఘాల ఐక్యవేదిక నాయకుల సమావేశం జరిగింది. స్టీరింగ్ కమిటీ బాధ్యులు కె.బసవలింగారావు మాట్లాడుతూ జీవోనం.117 రద్దు చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చి అంతకన్నా ప్రమాదకరమైన జీవోనం.19, 21లు విడుదల చేసి 9 రకాల పాఠశాలల వ్యవస్థను రూపొందించాలని పూనుకోవడం తగదన్నారు. నూతనంగా ఇచ్చిన ఈ ఉత్తర్వులు విరమించుకోవాలని డిమాండ్‌చేశారు. ప్రాథమిక పాఠశాలల్లో 1 నుంచి 5, ఉన్నత పాఠశాలల్లో 6 నుంచి 10 తరగతులు ఉండాలన్నారు. ఫౌండేషన్ పాఠశాలల ఏర్పాటు నిర్ణయం అంగీకరించమని తెలిపారు. ఉన్నత పాఠశాలల్లో ఆంగ్లమాధ్యమంతోపాటు తెలుగు పునరుద్ధరించాలన్నారు. ఐక్యవేదిక నాయకులు ఎం.కళాధర్, డి.కె.సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలకు ఇద్దరు ఎస్జీటీలను ఇవ్వాలని, విద్యార్థి, ఉపాధ్యాయ నిష్పత్తి 1:20 ఉండాలన్నారు. కార్యక్రమంలో ఐక్యవేదిక నాయకులు జీవీ.రాజు, యు.రాజశేఖరరావు, మహమ్మద్ ఖాలీద్, కె.శ్రీనివాసరావు, కొండయ్య, రహమాన్, పల్నాడు, బాపట్ల ప్రతినిధులు శ్రీనివాసరెడ్డి, ఎ.శ్రీనివాసరావు, జ్ఞానేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలకు ఎంపిక

క్రీడాకారులతో అసోసియేషన్ ప్రతినిధులు

మంగళగిరి, న్యూస్‌టుడే: ఒంగోలులో ఈనెల 31నుంచి వచ్చేనెల 2 వరకు జరిగే ఆంధ్రప్రదేశ్ సబ్ జూనియర్, జూనియర్, సీనియర్, మాస్టర్స్ ఎక్విప్డ్ పవర్‌లిఫ్టింగ్, బెంచ్ ప్రెస్ పోటీలకు గుంటూరు జిల్లా నుంచి 26 మంది పవర్‌లిఫ్టింగ్ క్రీడాకారులను ఎంపిక చేసినట్లు జిల్లా అసోసియేషన్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు విజయభాస్కర్‌రావు, షేక్ సందాని ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. మంగళగిరి ఫిట్ జోన్ జిమ్ జరిగిన ఎంపికలో మహిళా విభాగంలో 15 మంది, పురుష విభాగంలో 11 మందిని ఎంపిక చేసినట్లు పేర్కొన్నారు.

నల్లబర్లీ పొగాకు రైతులను ఆదుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న అజయ్‌కుమార్

పెదనందిపాడు, న్యూస్‌టుడే: రైతులు పండించిన నల్లబర్లీ పొగాకును కంపెనీలతో కొనుగోలు చేయించాలి లేదా ప్రభుత్వమే కొనుగోలు చేయాలని ఏపీ రైతు సంఘ జిల్లా అధ్యక్షుడు కంచుమాటి అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. స్థానిక తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో ఆదివారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. పొగాకు కొనుగోలు సమస్యపై ఈనెల 20న ఉదయం 10 గంటలకు పెదనందిపాడు పాత బస్టాండ్ కూడలిలో పెదనందిపాడు, కాకుమాను మండలాల పొగాకు రైతుల నిరసన ప్రదర్శన నిర్వహించనున్నట్లు చెప్పారు. ఎలాంటి ఆంక్షలు లేకుండా క్వింటా రూ.15 వేలకు కొనుగోలు చేయాలని కోరారు. నాయకులు ఎం.వెంకటేశ్వర్లు, జె.రామారావు, కె.వెంకటసుబ్బారావు, ఎన్.రాజేంద్ర ఉన్నారు.

నేటి నుంచి పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలు

గుంటూరు విద్య, న్యూస్‌టుడే: పదోతరగతి సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం నుంచి ప్రారంభం కానున్నాయి. జిల్లా వ్యాప్తంగా 4,224 మంది విద్యార్థులు హాజరు కానుండగా 27 కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తి చేశారు. దూర విద్య పదోతరగతిలో పరీక్షలు 9 కేంద్రాల్లో జరగనుండగా 971 మంది విద్యార్థులు హాజరుకానున్నారని అధికారులు తెలిపారు. ప్రధాన పార్యాంశాల పరీక్షలు 26వ తేదీ వరకు జరగనున్నాయి. పరీక్షలు ఉదయం 9.30 నుంచి 12.45 వరకు జరుగుతాయని పేర్కొన్నారు.

స్వర్ణ పంచాయతీ దిశగా అడుగులు

✦ ఇంటి పన్ను కంప్యూటరీకరణ 88.17 శాతం ✦ ఆధార్ అనుసంధానం 39.26 శాతం పూర్తి

న్యూస్‌టుడే, దుగ్గిరాల

మండలాలు: 16
ఇళ్లు: 2,48,117
యజమానులు: 2,30,516
మొత్తం రావాల్సిన పన్ను: రూ.43.95 కోట్లు

పంచాయతీలకు ప్రభుత్వం కేటాయిస్తున్న నిధులు, ప్రజలు చెల్లిస్తున్న పన్నులు ప్రతి పైసా జమ, ఖర్చు పారదర్శకంగా ఉండే విధంగా కూటమి ప్రభుత్వం రూపొందించిన స్వర్ణ పంచాయతీ యాప్ జిల్లాలో లక్ష్యం దిశగా అడుగులు వేస్తోంది. గతంలో ప్రజలు ఇంటి పన్ను పంచాయతీ సిబ్బందికి చెల్లిస్తే కొన్నిచోట్ల అవి దారి తప్పాయి. సరిగ్గా ప్రభుత్వ ఖాతాకు జమ కాలేదు. పర్యవసానంగా అనేకచోట్ల పంచాయతీల్లో పనిచేసే ఉద్యోగులు శిక్షలకు గురికాగా కొందరు సర్పంచులు తమ చెక్ పవర్ కోల్పోయారు. పైగా ప్రజలకు తాము చెల్లించిన పన్ను ప్రభుత్వ ఖాతాకు జమ అయిందో లేదో తెలిసేది కాదు. ప్రభుత్వానికి సరైన లెక్కలు రావడం లేదు. వీటన్నింటికీ స్వస్తి పలికేందుకు స్వర్ణ పంచాయతీ యాప్‌ను రూపొందించారు.

డిజిటల్ లావాదేవీలు: వచ్చే ఏడాది నుంచి వీలైనంత వరకూ ఇంటిపన్ను, కుళాయి పన్ను, పంచాయతీలకు ప్రజలు చెల్లించే పన్నులన్నీ ఇక నగదు రూపంలో తీసుకోకుండా ఉండేలా ప్రణాళిక రూపొందిస్తున్నారు. మరీ తప్పని పరిస్థితి అయితే తప్ప డిజిటల్ లావాదేవీలే జరగనున్నాయి. ఈ ఏడాది ప్రజలు చెల్లించిన పన్నులన్నీ ఆన్‌లైన్ చేసే ప్రక్రియ వేగంగా సాగుతోంది. దీని కోసం ఇంటి యజమాని పేరు, ఆస్తి పన్ను సంఖ్య, నివాస ప్రాంతం, గ్రామ పంచాయతీ, మండలం, జిల్లా, ఇంటి భవనం పరిస్థితి...ఇలా అన్ని వివరాలు కంప్యూటరీకరిస్తున్నారు. కొత్తగా యజమాని ఆధార్ సంఖ్య కూడా అనుసంధానం చేస్తున్నారు.

ప్రజలే చూసుకోవచ్చు

ఇప్పుడు జరుగుతున్న ఆన్‌లైన్ వర్క్ పూర్తయితే తాము ఎంత ఇంటి పన్ను చెల్లించాలి? బకాయిలు ఏమైనా ఉన్నాయా? తాము చెల్లించిన ప్రభుత్వ ఖాతాకు జమ అయిందా లేదా అనేది గ్రామాల్లో ఇక ప్రజలే స్వర్ణ పంచాయతీ యాప్‌లోకి వెళ్లి చూసుకోవచ్చు. ఇంటి దగ్గర నుంచే పన్ను చెల్లించేయచ్చు. జిల్లాలోని 16 మండలాల్లో వసూలు చేసిన ఇంటి పన్ను కంప్యూటరీకరణ చేసే పని 88.17శాతం, ఇంటి యజమానుల ఆధార్ అనుసంధానం ప్రక్రియ 39.26 శాతం పూర్తయ్యాయి. మిగిలినవి త్వరలో పూర్తి చేయమని జిల్లాలోని పంచాయతీ కార్యదర్శులకు చెబుతున్నాను.

- వెంకటసాయికుమార్, డీపీవో

నేటి నుంచి నాటకోత్సవాలు

వినుకొండ: ఎన్టీఆర్ 102వ జయంతి సందర్భంగా వినుకొండలో నందమూరి కళాపరిషత్ నాటకోత్సవాలు నిర్వహిస్తుంది. ఈనెల 19, 20, 21 తేదీల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రాంగణంలో 'నాటికలను కళాకారులు ప్రదర్శించనున్నారు. ఈ మేరకు ప్రభుత్వ చీఫ్‌విప్ జీవీ ఆంజనేయులు తన కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి బ్రోచర్‌లను ఆదివారం ఆవిష్కరించారు. తొలి రోజు 'జనరల్ బోగీలు' (సాయి ఆర్ట్స్, కొలకలూరు), 'కిడ్నాప్' (ఉషోదయం కళానికేతన్, కట్రపాడు), రెండో రోజు 'నాశత్రువు' (యువభేరి థియేటర్స్, హైదరాబాద్), 'హక్కు' (సిరిమువ్వ కల్చరల్స్, హైదరాబాద్), మూడో రోజు 'స్వేచ్ఛ' (విశ్వశాంతి కల్చరల్ అసోసియేషన్, హైదరాబాద్) 'దేవరాగం' (సౌజన్య కళాస్రవంతి, ఉత్తరాంధ్ర) నాటికలు ప్రదర్శిస్తారు.

EENADU eClassifieds

MARKETING/ SALES

Wanted Real Estate Marketing Team Managers with Teams/ Channel Partners, Marketing Executives, Team Leaders, Employees, Teachers, House Wifes, Retd. Employees & All are eligible. Ph: 9160038555.

BUSINESS SERVICES

బంగారం బ్యాంకులలో/ ఏ ఇతర ప్రైవేటు సంస్థలలో తాకట్టులో ఉన్నవి విడిపించి ఈరోజు మార్కెట్ ధర ప్రకారం కొనబడును. (స్పాట్ క్యాష్). Ph: 94757 50267.

బంగారం కొనబడును. బ్యాంకులలో, ఇతర ప్రైవేట్ సంస్థలలో తాకట్టులో ఉన్న మీ బంగారం మా డబ్బుతో విడిపించి అధిక దరకు కొనబడును. (స్పాట్ క్యాష్). సంప్ర: 87907 41166.

EDUCATION

నర్సింగ్ (Girls), MLT, వెటర్నరీ, అగ్రికల్చర్, ఫిజియోథెరపీ కోర్సులకు అడ్మిషన్లు జరుగుచున్నవి. బాల బాలికలు హాస్టల్ వసతి కలదు. M.S.M.College, Guntur. 73867 06839, 77804 94333.

REAL ESTATE

HOUSE FOR SALE

GENERAL

West Facing House, 60 Square Yards RCC Building for Sale in Pandaripuram 5th Line Chilakaluripeta. Contact No. 9866139365.

PLOT FOR SALE

TENALI

Urgent Sale: తెనాలికి అతి సమీపంలో ఉన్న అంగలకుదురు రైల్వేస్టేషన్ ఎదురుగా 266.6 గజాల పడమర దిక్కు ఇంటి స్థలం అమ్మబడును. Ph: 93472 45658, 76590 60512.

JOBS

Wanted School Principal (with accommodation) (35k to 60k) Teachers (10K to 30K) for all the Subjects (Nursery to X) ✆: 95029 22661, 77300 77033, Time: 10 to 4 pm.

Wanted Designers, DTP with Telugu, English Typing and Offset Printing Machine Operators Con: Don Bosco Printing Press, Guntur. Ph: 98661 13331 & 83309 60969.

Wanted Counter Cashier Require for restaurant 1+years experience, Any Degree, Computer Knowledge must. Attractive Salry. JKC Road, Guntur. 63036 36898.

Wanted Lady Steward/Waitress for Restaurant 1+Years experience any Degree, Attractive Salary. JKC Road, Guntur. 63036 36898.

Wanted Junior Accountant with Tally Erp 9 and GST Returns Filing knowledge at VSG Associates, 13/2 Arundelpet, Guntur. Cell. 95509 17354.

భారతదేశ అగ్రగామి సంస్థలో పార్ట్ టైం/ ఫుల్ టైం బిజినెస్ పార్ట్నర్‌గా చేరండి. అధిక కమిషన్ సంపాదించుకోండి. విద్యార్హత: 10th, Age: 30 నుండి 65 సం॥ వరకు. 79892 46788.

ప్రముఖ శ్యాంసంగ్ ఆథరైజ్ సర్వీస్ సెంటర్ నందు వర్క్ చేయుటకు కంప్యూటర్ ఆపరేటర్స్ స్త్రీ/పురుషులు కావలెను. శాలరీ: 12K to 20K లక్ష్మీపురం మెయిన్ రోడ్ ఫుడ్‌ల్యాండ్ పోరూం పైన గుంటూరు. ✆ 75693 33108, 89775 89589.

రామకృష్ణ ఓల్డేజ్ హోం (AP No:1) VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధులు / పేషంట్ల సేవకు ఇంటి / వంట పని, బేబీకేర్ కొరకు స్త్రీ / పు వర్కర్లు కావలెను. బో+వ+జీతం: 16-18 వేలు, ఏజెంట్ కమీషన్: 5000/-. ✆ 95420 47788, 63010 53690.

రాఘవ ఆటో ఫైనాన్సియర్స్ మంగళగిరి నందు కలెక్షన్ చేయుటకు కలెక్షన్ ఎగ్జిక్యూటివ్ కావలెను. వయస్సు: 21-35 శాలరీ: 17K - 18K, TA, ఇన్సెంటివ్స్. అర్హత: ఇంటర్ ఆపైన. టూ వీలర్ తప్పనిసరి అనుభవం గల వారికి ప్రాధాన్యత. 91547 46824, 91540 67714.

6th to 10th తరగతులకు హిందీ, మ్యాథ్స్ సబ్జెక్ట్స్ బోధించుటకు టీచర్లు మరియు PET కావలెను. ఇంటర్వ్యూ: 20-05-2025. సంప్ర: MVS కోటేశ్వరరావు మెమోరియల్ స్కూల్, ఇన్నర్ రింగ్ రోడ్, శిల్పారామం, దగ్గర, గుంటూరు. 94903 00859.

ఒమేగా హోంకేర్‌నందు వృద్ధులను/ పేషెంట్స్‌ని/ పిల్లలను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం 20K. ✆ 89776 39662, 89776 39663.

ప్రముఖ ఇన్సూరెన్స్ కంపెనీ నందు మీ ఇంటి వద్దనే ఉంటూ పనిచేయుటకు స్త్రీ పురుషులు కావలెను. ప్రతివారం ఆకర్షణీయమైన సంపాదన సంప్రదించండి. 82975 53129.

అగ్రికల్చరల్ డ్రోన్స్ ఆపరేటర్స్ అర్జంట్‌గా కావలెను. శిక్షణ ఇచ్చి మా వద్దనే ఉద్యోగం ఇవ్వబడును. శిక్షణ సమయంలో వసతి మరియు భోజనం కల్పించబడును. అర్హత: 10th పాస్ /ఇంటర్ / పాలిటెక్నిక్ / డిగ్రీ. వ: 18+. గుంటూరు. 93811 75886.

SECURITY GUARDS

గుంటూరు సిటీలోని ప్రముఖ విద్యాసంస్థలలో పనిచేయుటకు అనుభవం కలిగిన సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత: 10th డ్యూటీ 12 గంటలు భోజన వసతి కలదు. గుంటూరు వారికి ప్రాధాన్యత. 99898 93331.

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో ఈ వార్తాపత్రికకు ఏవిధమైన సంబంధం లేదు. ప్రకటనదారులు సరుకుల అమ్మకం లేదా అందించిన సేవల విషయంలో తప్ప, ప్రకటనల ద్వారా ప్రజల నుండి ఎట్టి డబ్బును వసూలు చేయరాదు. డబ్బును వసూలుచేసే ప్రకటనకర్తను బ్లాక్- లిస్టులో ఉంచే మరియు/ లేదా అతనిపై చట్టపరమైన చర్య తీసుకునే హక్కు యాజమాన్యానికి కలదు.

Book your 5 lines Classified Colour Rs.770/- 3Ads Package Rs.1945/-

5 lines Classified B/W Rs.650/- 3Ads Package Rs.1625/-

ప్రకటనపై 5% జి.ఎస్.టి. అదనం

తక్కువ బడ్జెట్‌లో మీ అవసరాలు తీర్చే ఏకైక మార్గం.. ఈనాడు లో ప్రకటన ఇవ్వటం

పూర్తి వివరాలకు సంప్రదించండి: 8008510541

ద్విచక్ర వాహనం నుంచి పడి ప్రాణాలు కోల్పోయిన కార్మికుడు

నాగరాజు (పాత చిత్రం)

చేబ్రోలు, న్యూస్‌టుడే: కూలి డబ్బులు తీసుకుందామని వస్తూ.. ప్రమాదవశాత్తు ద్విచక్రవాహనం పై నుంచి పడి తాపీ కార్మికుడు మృతి చెందిన ఘటన ఇది. ఎస్సై వెంకట కృష్ణ కథనం ప్రకారం... నారాకోడూరుకు చెందిన రెడ్డి నాగరాజు (42) తాపీ పని చేసుకుని జీవనం సాగిస్తున్నారు. పని తాలూకు నగదును మేస్త్రి ఆదివారం బ్యాంకు ఖాతాలో జమచేయగా వాటిని ఏటీఎంలో తీసుకునేందుకు చేబ్రోలు వస్తుండగా మార్గమధ్యలో వాహనంపై నుంచి పడిపోయి గాయాలపాలయ్యారు. స్థానికులు గమనించి 108లో గుంటూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా వైద్యులు పరీక్షించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపారు. భార్య శివపార్వతి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. ఆయనకు ఇద్దరు కుమార్తెలున్నారు.

ప్రాణం తీసిన అతివేగం

ఒకరి మృతి.. మరొకరికి గాయాలు

తాడేపల్లి, న్యూస్‌టుడే: అతివేగంతో దూసుకెళ్తున్న కారు బీభత్సం సృష్టించింది. రెండు ద్విచక్రవాహనాలను ఢీకొనడంతో ఓ వ్యక్తి మృతి చెందగా.. మరొకరు గాయపడ్డారు. తాడేపల్లి సీఐ కళ్యాణ్‌రాజు తెలిపిన వివరాల మేరకు... ఆదివారం రాత్రి 10 గంటల సమయంలో పెనుమాక నుంచి రెండు ద్విచక్ర వాహనాలు వస్తుండగా... ఉండవల్లి వైపు నుంచి అతివేగంగా వస్తున్న కారు అదుపుతప్పి వాటిని ఢీకొట్టింది. అనంతరం సమీపంలోని విద్యుత్తు స్తంభాన్ని ఢీకొని ఆగింది. ఈ ఘటనలో ఒక ద్విచక్ర వాహనంపై ఉన్న పెనుమాక గ్రామానికి చెందిన బ్రహ్మయ్య(65) తీవ్రంగా గాయపడగా..ఆయన్ను తాడేపల్లిలోని మణిపాల్ వైద్యశాలకు తరలించగా అప్పటికే మృతిచెందినట్లు పోలీసులు తెలిపారు. మరో బైక్‌పై ఉన్న వ్యక్తి గాయాలపాలై ఎయిమ్స్‌లో చికిత్స పొందుతున్నారు.

లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

ఫిరంగిపురం గ్రామీణం: ద్విచక్ర వాహనాన్ని లారీ ఢీ కొట్టిన ఘటనలో వ్యక్తి మృతి చెందాడు. ఈ సంఘటన మండలంలో ఆదివారం రాత్రి చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు మేడికొండూరు మండలం డోకిపర్రుకు చెందిన తంబూరు బ్రహ్మేశ్వరరావు(37) ఒక పని నిమిత్తం ఫిరంగిపురం వెళ్లాడు. కాసేపటికి ద్విచక్ర వాహనంపై ఇంటికి బయలుదేరాడు. వేములూరిపాడు శివారు వద్దకు వచ్చాడు. అదే సమయంలో వెనుకగా వస్తున్న లారీ ద్విచక్ర వాహనాన్ని వెనుక నుంచి ఢీ కొట్టింది. ప్రమాదంలో బ్రహ్మేశ్వరరావు కింద పడ్డాడు. తీవ్ర గాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు వివరాలు సేకరించారు. మృతదేహాన్ని గుంటూరు సర్వజనాసుపత్రికి తరలించారు.

అప్పుల బాధతో రైతు బలవన్మరణం

క్రోసూరు: క్రోసూరు మండలం పీసపాడులో ఆదివారం అప్పుల బాధ తాళ లేక రైతు బలవన్మరణం చెందాడు. పోలీసుల వివరాల మేరకు.. గ్రామానికి చెందిన ఎర్రనేని చిన్న వెంకటేశ్వర్లు (59) తన రెండు ఎకరాల పొలంలో వాణిజ్య పంటలు సాగు చేయగా తీవ్రంగా నష్టం వచ్చింది. రూ.10 లక్షల వరకు అప్పు చేశాడు. అప్పు తీర్చేమార్గం లేక ఆదివారం ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగు మందు తాగి ఆత్మహత్య చేసుకున్నాడు. అతనికి భార్య, అమ్మాయి, అబ్బాయి ఉన్నారు. ఎస్సై రవికుమార్ కేసు దర్యాప్తు చేస్తున్నారు.

91.9FM Vijayawada Mee FM

ఈఎఫ్ఎమ్ కార్యక్రమాలు

సోమవారం నుంచి శుక్రవారం

కార్యక్రమము	ప్రసార వేళలు
ఉషోదయం	ఉ. 5 - ఉ. 7
ఈ-మార్నింగ్స్	ఉ. 7 - ఉ. 11
నువ్వా నేనా	ఉ. 11 - మ. 2
సత్యభామ	మ. 2 - సా. 5
లైట్ తీస్కో	సా. 5 - రా. 9
సరదాగా కాసేపు	రా. 9 - రా. 12
బ్యాక్ టు బ్యాక్ సాంగ్స్	రా. 12 - తె. 5

/Eenadufm

For Advertising on Eenadu FM Contact 80080 03297

బ్రాయిలర్ ధరలు (కిలో 1కి రూ.లలో)

వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 127, రిటైల్ ధర - 149, చికెన్ విత్‌స్కిన్ - 216, చికెన్ స్కిన్‌లెస్ - 246.

కృష్ణా జిల్లాలో: వెన్‌కాబ్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర -124 రిటైల్ ధర 146 చికెన్ విత్ స్కిన్ - 212, చికెన్ స్కిన్‌లెస్ - 241.

అమరావతి పౌల్ట్రీ ఫార్మర్స్ & ట్రేడర్స్ వెల్ఫేర్ అసోసియేషన్: బ్రాయిలర్ ఫారం లిఫ్టింగ్ ధర - 130, 139, 150 చికెన్ విత్ స్కిన్ - 248 చికెన్ స్కిన్‌లెస్ - 258.

నెక్ సూచించిన కోడిగ్రుడ్లు ధర

ఈరోజు నెక్ విజయవాడ జోన్ సూచించే ప్లాస్టిక్ ట్రే ఫారం గేటు గుడ్ల ధర 100 గుడ్లకు రూ. 550 (వాణిజ్యం & పరిశ్రమల సమాచారం కోసం) ★ నెక్ విజయవాడ. ఈరోజు ఫారం కోడి ధర కిలో రూ.86/-.

ఈనాడు

దినపత్రికలో అన్ని రకాల ప్రకటనల (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు

Cell: 80085 10541

ఈనాడు పత్రిక కోసం సంప్రదించండి

Cell: 80085 14589

తెనాలి

• తెనాలి • పొన్నూరు

20న తెదేపా మినీ మహానాడు

తెనాలి టౌన్: రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు ఈ నెల 20వ తేదీన తెనాలి నియోజకవర్గ స్థాయి తెదేపా మినీ మహానాడు కార్యక్రమం స్థానిక ఎన్వీఆర్ కల్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు పార్టీ పట్టణ అధ్యక్షుడు తాడిబోయిన హరిప్రసాద్ తెలిపారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి నిర్వహించే సమావేశంలో ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్, తదితరులు పాల్గొంటారని నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు.

విద్యార్థులకు నగదు బహుమతులు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణ ఎన్ఎస్ఎస్ మున్సిపల్ ఉన్నత పాఠశాల్లో ఇటీవలి పదో తరగతి ఫలితాల్లో ఉత్తమ మార్కులు సాధించిన ఫరీద్, లక్ష్మీలకు ఒక్కొక్కరికి రూ.5 వేల వంతున యం.నాగరాజు అందించారు. ఆదివారం నిర్వహించిన కార్యక్రమంలో ఇన్‌ఛార్జి ప్రధానోపాధ్యాయిని ప్రసూనాదేవి, బెల్లంకొండ వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

20 నుంచి క్రికెట్ పోటీలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: కేసీఎల్ క్రికెట్ లీగ్ పోటీలు ఈ నెల 20వ తేది నుంచి జూన్ 5వ తేదీ వరకు స్థానిక వీఎస్ఆర్ అండ్ ఎన్వీఆర్ కళాశాల క్రీడా మైదానంలో నిర్వహించనున్నట్లు నిర్వాహక ప్రతినిధులు తెలిపారు. క్రీడా మైదానంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో కోలా అశోక్, మణికంఠ, వేణుగోపాల్, వెంకట్రావు, మురళి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

యోగా సభ్యుల వితరణ

తెనాలి టౌన్: అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న పట్టణానికి చెందిన బీబీజాన్‌కు శ్రీఆంజనేయం ధ్యాన యోగా మండలి సభ్యులు రూ.14 వేలు, బియ్యం బస్తా అందించారు. యోగాచార్య కిషోర్‌గురూజీ, సాధకులు ఆదివారం బీబీజాన్ ఇంటికి వెళ్లి ఆమెకు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

తెనాలి : 80085 73125 పొన్నూరు : 80085 73144

? తెనాలి పట్టణ సుల్తానాబాద్ స్వర్ణ ఎన్‌క్లేవ్ ప్రాంతంలో రోడ్డు వెంబడి తాగి పడేసిన కొబ్బరిబోండాలను ట్రాక్టర్లతో తెచ్చి పడేస్తున్నారు. ఇతర వ్యర్థాలూ వేస్తున్నారు. ఈ ప్రాంతం అంతా అపరిశుభ్రంగా ఉంది. **- ప్రసాద్, సుల్తానాబాద్**

✔ వాటిని తరలిస్తాం. సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం.

? తెనాలి చినరావూరు పార్కు రోడ్డులో వీధి దీపాలు వెలగడం లేదు. **-పావని, చినరావూరు** ✔ సత్వరం మరమ్మతులు చేయిస్తాం. **(పై ప్రశ్నలకు పురపాలక కమిషనర్ బి.శేషన్న సమాధానాలు ఇచ్చారు), –న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

? పొన్నూరు వడ్డిముక్కల రోడ్డులో వీధి దీపం వెలగడం లేదు. రాత్రి సమయంలో రాకపోకలకు ఇబ్బందిగా ఉంది. **-కె.నాగేశ్వరరావు, వడ్డిముక్కల రోడ్డు**

✔ వీధి దీపం బాగు చేయిస్తాం. -జంగం అపర్ణ, సహాయ ఇంజినీరు

? పట్టణంలోని శాంతినగర్ శివారులో చెత్త పేరుకుపోయింది. దుర్వాసన వస్తోంది. **-ఎన్.డేవిడ్, శాంతినగర్**

✔ చెత్తను తొలగిస్తాం. **-శ్రీనివాసరావు, ప్రజారోగ్యశాఖాధికారి, –న్యూస్‌టుడే, పొన్నూరు**

స్పందనకు వందనం

మేమున్నాం...మీకు తోడుగా శీర్షికన ఈనాడులో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. ✶ పొన్నూరు పట్టణం విద్యానగర్ లోని మురుగు నీటి కాలువలో పేరుకుపోయిన వ్యర్థాలు తొలగించారు. ✶ 17వ వార్డులో పాడైపోయిన చేతి పంపును బాగు చేయించారు. ✶ తెనాలి పట్టణం చెంచుపేట డొంక రోడ్డులో కాలువల్లోని వ్యర్థాలను తొలగించారు.

–న్యూస్‌టుడే, తెనాలి టౌన్, పొన్నూరు

జోరుగా.. హుషారుగా..

తెనాలి టౌన్, న్యూస్‌టుడే

యుద్ధకళ తైక్వాండో సాధనలో విద్యార్థులు

శిక్షణలో విద్యార్థులు

తైక్వాండో.. యుద్ధ కళ. పాఠశాలలు, కళాశాలలు, విశ్వవిద్యాలయాలతో పాటు ఇది ఒలింపిక్ గేమ్ కూడా. ఆత్మరక్షణతో పాటు ఫిట్‌నెస్‌కు, క్రమశిక్షణకు దోహదం చేసే ఈ క్రీడపై విద్యార్థుల్లో ఆసక్తి పెరుగుతోంది. చదువుతో పాటు ఈ తరహా ఆటల్లోనూ పిల్లలు రాణిస్తే భవిష్యత్తుకు ఉపయోగపడుతుందని పెద్దలు భావిస్తున్నారు. మరో వంక ఏమాత్రం సమయం దొరికినా చరవాణుల్లో ఆన్‌లైన్ ఆటలతో పిల్లలు సమయం వృథా చేసుకోకుండా తైక్వాండో శిక్షణతో మేలు జరుగుతుందన్న ఆలోచనతో ఎక్కువ మంది పిల్లలు ఈ క్రీడ నేర్చుకోవడానికి ఉత్సాహం చూపిస్తున్నారు. ప్రస్తుత వేసవి సెలవుల్లో తెనాలిలో విద్యార్థులు తైక్వాండో సాధన చేస్తున్నారు. గత కొంత కాలంగా తర్ఫీదుపొందుతున్న వారు మరింతగా రాణించేందుకు, కొత్త వారు క్రీడ గురించి తెలుసుకుని సాధన ప్రారంభించడానికి వేసవి సెలవులు అనుకూలమని గురువు కొక్కిలిగడ్డ ప్రసాద్ తెలిపారు. సాధన చేసే వారు క్రమంగా పెరుగుతున్నారని ఆయన వివరించారు.

ఇప్పుడే మొదలు పెట్టాం

తోటి విద్యార్థులు తైక్వాండో పోటీల్లో పాల్గొంటుంటే చూసి మేమూ నేర్చుకోవాలనుకున్నాం. వేసవి సెలవులు ఇవ్వగానే సాధన ప్రారంభించాం. రోజూ ఉదయం 6 నుంచి 8 గంటల వరకు తర్ఫీదు పొందుతున్నాం. ఆట బాగుంది. స్కూల్స్ తెరిచిన తరవాత కూడా శిక్షణ కొనసాగిస్తాం.

– ఆసిఫ్, 6వ తరగతి, రాహిల్, 4వ తరగతి

ఆటను మరింత మెరుగుపరుచుకోవాలని..

మేము ఇప్పటికే తైక్వాండో నేర్చుకుంటున్నాం. జిల్లా స్థాయిలో పతకాలు గెలుచుకున్నాం. ఆటను మరింత మెరుగుపరుచుకుని.. తరవాత దశ పోటీల్లోనూ విజయం సాధించడానికి వేసవి సెలవుల్లో అదనపు సమయాన్ని సద్వినియోగం చేసుకుంటున్నాం.

– వైష్ణవి, 5వ తరగతి, వసియ, 3వ తరగతి

జాతీయ స్థాయిలో పతకాలు సాధించడమే ధ్యేయం

మేము ఐదు సంవత్సరాల నుంచి తైక్వాండో నేర్చుకుంటున్నాం. జిల్లా, రాష్ట్ర, జోన్ స్థాయి పోటీల్లో పతకాలు గెలుచుకున్నాం. త్వరలో జరగనున్న జాతీయ స్థాయి పోటీల్లో మరింత మెరుగైన ఆటను ప్రదర్శించి పతకాలు సాధించేందుకు శిక్షణ పొందుతున్నాం.

– తమోజ్ఞ, ఇంటర్ విద్యార్థి, జైరాం, 8వ తరగతి

పాడి రైతులకు అండగా సంగం డెయిరీ

పొన్నూరు, న్యూస్‌టుడే: పాడి రైతులకు సంగం డెయిరీ అండగా ఉంటుందని డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్ పేర్కొన్నారు. మండలంలోని చింతలపూడి పాల ఉత్పత్తిదారుల సంఘంలో పాలు పోస్తున్న పాడి రైతు ఓరుగంటి బాలకృష్ణ చెందిన పాడి పశువు మృతి చెందడంతో సంగం డెయిరీ పశు సంక్షేమ పథకం కింద ఆదివారం రూ.60 వేల చెక్కును పాడి రైతుకు ఆయన అందజేశారు. సంగం డెయిరీ బోర్డు సభ్యులు బొర్రు రామారావు పాల్గొన్నారు.



పాడి రైతుకు చెక్కు అందజేస్తున్న సంగం డెయిరీ ఛైర్మన్ ధూళిపాళ్ల నరేంద్రకుమార్

ఆయుర్వేద వైద్య శిబిరానికి స్పందన

పెదకాకాని, న్యూస్‌టుడే: అగతవరప్పాడులోని ప్రాథమికోన్నత పాఠశాలలో వెంకటేశ్వర ఆయుర్వేదిక్ ఆసుపత్రి ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన ఉచిత ఆయుర్వేదిక్ వైద్య శిబిరానికి స్పందన వచ్చింది. ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 1గంటల వరకు 160 మందికి పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు డాక్టర్ కొండా వెంకటేశ్వర్లు తెలిపారు. వైద్యులు కార్షప్, మౌనిక, మేనేజర్ మల్లేశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డు వేశారు.. మధ్యలో వదిలేశారు

తెనాలి పట్టణం నందులపేట పరుచూరి వారి బజారులో అటూ ఇటూ రెండు వైపులా రోడ్డు వేసి మధ్య సుమారు 60 అడుగుల ప్రాంతాన్ని వదిలేశారు. దీని వల్ల వీధిలోని వారంతా రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. వర్షం పడిన సందర్భంలో ఆ బురద అన్ని గృహసముదాయాలకూ చేరుతుంది. స్థానికులు తమ సమస్యను పరిష్కరించాలని దాదాపు ఐదు సంవత్సరాల నుంచి ప్రజాప్రతినిధులు, అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. ఇప్పటికైనా సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. **- న్యూస్‌టుడే, తెనాలి టౌన్**

జగజ్జనని..జయములివ్వు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడులో పోలేరమ్మ తిరునాళ్లలో భాగంగా ఆదివారం ఆలయ కమిటీ, గ్రామస్థుల ఆధ్వర్యంలో అమ్మవారికి మల్లెపూల పూజ నిర్వహించారు. వేద పండితులు నూతలపాటి సునీల్, కె. రాఘవాచార్యులు శాస్త్రోక్తంగా ఈ క్రతువు జరిపించారు.

ఆసుపత్రికి పూర్వ వైభవం తీసుకొస్తాం

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న మంత్రి నాదెండ్ల మనోహర్

కొల్లిపర, న్యూస్‌టుడే: కొల్లిపర ఆసుపత్రికి పూర్వవైభవం తీసుకొస్తామని రాష్ట్ర పౌరపరఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ అన్నారు. స్థానిక సామాజిక ఆరోగ్యకేంద్రంలో ఆదివారం ఉచిత వైద్యశిబిరాన్ని మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రక్తనిధి, ఎక్సరే, స్కానింగ్ యంత్రాలను అందుబాటులోకి తెస్తామని, సాంకేతిక నిపుణుల నియామకం చేపడతామని చెప్పారు. ఎనిమిది ప్రధాన విభాగాల్లో వైద్య నిపుణులు సేవలను అందించారని పేర్కొన్నారు. సీహెచ్‌సీ వైద్యాధికారి భరత్ మాట్లాడుతూ 650 మందికి వైద్యసేవలను అందించామని, ఐదుగురు రోగులను పెద్దాసుపత్రికి వెళ్లాలని సూచించామని తెలిపారు. రోగులకు ఉచిత ప్రయాణం, భోజనవసతి సౌకర్యం కల్పించామన్నారు. ఎంపీపీ భీమవరపు పద్మావతి, కూటమి నాయకులు యర్రు వెంకయ్యానాయుడు, అడపా నారాయణరెడ్డి, హరికృష్ణ, వంగా సాంబిరెడ్డి, భీమవరపు కోటిరెడ్డి, ఆళ్లవీరారెడ్డి, ఎంపీడీవో వి.విజయలక్ష్మి, తహసీల్దార్ సిద్ధార్థ తదితరులు పాల్గొన్నారు.

కల్యాణం.. కమనీయం

అలంకరణలో స్వామి, అమ్మవార్లు

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: తెనాలి వైకుంఠపురం లక్ష్మీ పద్మావతీ సమేత వెంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీవారి బ్రహ్మోత్సవాల సందర్భంగా నాలుగో రోజు ఆదివారం రాత్రి స్వామివార్ల కల్యాణం కమనీయంగా సాగింది. పద్మశాలీయ బహూత్తమ సంఘం తెనాలి ప్రతినిధులు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. అధిక సంఖ్యలో భక్తులు కల్యాణం తిలకించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలతో పద్మశాలీయ బహూత్తమ సంఘం ప్రతినిధులు

ప్రసన్నాంజనేయుడికి అన్నాభిషేకం

చేబ్రోలు, న్యూస్‌టుడే: కొత్తరెడ్డిపాలెం ప్రసన్నాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమజ్జయంతి వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారు. దీనిలో భాగంగా ఆదివారం స్వామికి అర్చకులు అన్నాభిషేకం నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై స్వామిని దర్శించుకున్నారు.

అంచు.. ఆదమరిస్తే ముంచు..

గొల్లమూడి నుంచి ఉప్పలపాడుకు వెళ్లే తారురోడ్డు అంచు రెండున్నర అడుగుల మేర కుంగిపోయి ప్రమాదకరంగా ఉంది. అటుగా నిత్యం బస్సులు, కార్లు, ట్రాక్టర్లు, ద్విచక్ర వాహనాలు రాకపోకలు సాగిస్తుంటాయి. ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని వాహనదారులు భయపడుతున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి మరమ్మతులు నిర్వహించాలని వాహనదారులు కోరుతున్నారు. **-న్యూస్‌టుడే, పెదకాకాని**

మురుగు.. జనం బేజారు

మండలంలోని కట్టెంపూడి ప్రధాన రహదారిలోని మురుగు కాలువలో వ్యర్థాలు పేరుకుపోయాయి. మురుగు ముందుకు కదలడం లేదు. దుర్వాసనతోపాటు దోమల సమస్య ఎక్కువగా ఉందని స్థానికులు వాపోతున్నారు. అధికారులు స్పందించి కాలువలోని వ్యర్థాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు.

- న్యూస్‌టుడే, పొన్నూరు

సందడిగా బాల్యమిత్రుల వార్షికోత్సవం

సభ్యుల బృందం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: టీహెచ్ఎస్ బ్రాంచ్ పాఠశాల పూర్వ విద్యార్థుల సంఘం 'బాల్యమిత్ర' పదో వార్షికోత్సవం పట్టణంలో ఆదివారం సందడిగా జరిగింది. బాల్యమిత్రుడు, ఐఆర్ఎస్ అధికారి పి.ఆనందకుమార్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. సభ్యులు రానున్న రోజుల్లో చేపట్టాల్సిన సేవా కార్యక్రమాలపై చర్చించారు.

గాయపడిన ఉపాధి కూలీకి సాయం

చేబ్రోలు,న్యూస్‌టుడే: పని చేసే చోట కూలీకి గాయం కావడంతో తోటి కూలీలు ఆ కుటుంబాన్ని ఆదుకున్నారు. మండలంలోని మంచాలలో ఇటీవల ఉపాధి హామీ పథకంలో భాగంగా పంటకాల్వ తీస్తుండగా పద్యాల శివ పార్వతీకి గడ్డపార తగిలి కాలికి గాయం అయ్యింది. తోటి కూలీలు అందరూ కలిసి నెలక సరిపడా నిత్యావసరాలతోపాటు నగదును అందజేశారు.

పూరిల్లు దగ్ధం

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణ చెంచుపేటలో ఆదివారం తెల్లవారుజామున విద్యుత్తు షార్ట్ సర్క్యూట్‌తో పూరిల్లు దగ్ధం అయింది. తెనాలి అగ్నిమాపక కేంద్ర సిబ్బంది మంటలు విస్తరించకుండా అదుపు చేశారు.

ధర్మపరిరక్షణే లక్ష్యం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే: ధర్మ పరిరక్షణ, సమాజ శ్రేయస్సు బ్రాహ్మణ పరిషత్ లక్ష్యమని నిర్వాహకులు మెట్ట పార్థసారథి పేర్కొన్నారు. స్థానిక కొత్తపేటలోని ప్రైవేటు హాలులో ఆదివారం నిర్వహించిన ఉచిత సామూహిక ఉపనయన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా 11 మందికి ఉపనయన సంస్కారాలు నిర్వహించారు. బ్రాహ్మణ పరిషత్ తెనాలి శాఖ అధ్యక్ష, కార్యదర్శులు కోట పార్థసారథి, చింతపల్లి సాయి కిరణ్, కోశాధికారి కామరాజు గడ్డ రామచంద్రమూర్తి కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

గోపాలకృష్ణ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం

తెనాలి(కొత్తపేట), న్యూస్‌టుడే: విశ్రాంత ఉపాధ్యాయుడు, పాత్రికేయుడు ఆర్.ఎన్.గోపాలకృష్ణ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయాలని సంకల్పించినట్టు పలువురు వక్తలు పేర్కొన్నారు. స్థానిక అపరకర్మశాలలో ఆదివారం నిర్వహించిన ఆయన వర్ధంతి సభలో వారు మాట్లాడారు. గోపాలకృష్ణ పేరున స్మారక జర్నలిస్టు పురస్కారం ఏటా ప్రదానం చేయనున్నట్లు దర్శకుడు దిలీప్‌రాజా తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కేసన శంకరరావు, వేమూరి విజయభాస్కర్, ఎన్.వేణుగోపాల్, టి.రామాచార్యులు, హరికృష్ణ, కిరణ్‌కుమార్, అక్కల రామకృష్ణ తదితరులు ఆయన చిత్రపటం వద్ద నివాళులర్పించారు.

వేలాడుతున్న ప్రమాదం

ఇటీవల వీచిన ఈదురుగాలులకు భారీ వృక్షాలు నేలకొరిగాయి. మరి కొన్ని కొమ్మలు విరిగాయి. ఈ క్రమంలోనే బుర్రిపాలెంరోడ్డులోని వివేకా సెంట్రల్ స్కూల్ వద్ద ఓ చెట్టు కొమ్మ విరిగి గత వారం నుంచి వేలాడుతోంది. అది ఎప్పుడైనా కింద పడే ప్రమాదం పొంచి ఉంది. ఆర్ అండ్ బీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

-న్యూస్‌టుడే, తెనాలి (కొత్తపేట)

సమస్యలతో సహవాసం

తెనాలి (కొత్తపేట), న్యూస్‌టుడే

లక్ష్మీనగర్ కాలనీలో ర్యాంపు నిర్మించి.. వదిలేసిన అప్రోచ్ ఇలా..

పొంగిపొర్లుతున్న మురుగు

పట్టణంలోని లక్ష్మీనగర్, బీసీ కాలనీ వాసులు సమస్యలతో సహవాసం చేస్తున్నారు. ఈ కాలనీల్లో మూడు వేల పైగా జనాభా నివసిస్తున్నారు. మున్సిపల్ అధికారులు ప్రణాళికాబద్ధంగా పనులు చేపట్టకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు.

★ లక్ష్మీనగర్ కాలనీలో రోడ్లు, ర్యాంపులు నిర్మించినా.. కాలువలు, అప్రోచ్‌లు వేయడం మరిచారు. మురుగు ముందుకు కదలక తరచూ పొంగి రహదారిపైకి చేరుతోంది. కాలనీలోని మున్సిపాలిటీ చేతి పంపుల నుంచి చవ్వ నీరు వస్తోంది. ఈ నీటిని ల్యాబ్‌లో పరీక్షించగా వాడరాదని సూచించారు. కాలనీ పక్క రోడ్డులో మున్సిపాలిటీ చెత్త ట్రాక్టర్లు పార్కింగ్ చేస్తున్నారు. దీంతో వాహనాల రద్దీ పెరిగి తరచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయి. వాహనాలు అక్కడ పార్కింగ్ చేయకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. పాలాద్రి కాలువ వద్ద చేపలు, మాంసం అమ్మకాలు జరుపుతున్నారు. వాటిని బాగు చేసిన వ్యర్థాలను కాలువలో కుమ్మరిస్తున్నారు. దుర్వాసన వస్తుందని, పోయకుండా చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. బుర్రిపాలెం రోడ్డులోని పాలాద్రి కాలువ నుంచి మహాప్రస్థానం రోడ్డులో మందుబాబులు గుంపులుగా చేరి మద్యం తాగటం పరిపాటి అయ్యింది. ఈ రోడ్డులో రాకపోకలు సాగించడానికి జనం భయపడుతున్నారు.

★ బీసీ కాలనీలోని మున్సిపాలిటీ ఖాళీ స్థలంలో పెరిగిన పిచ్చి మొక్కలతో స్థానికులు ఇబ్బంది పడుతున్నారు. అధిక సంఖ్యలో వీధి కుక్కలు సంచరిస్తు కరుస్తున్నాయి. మున్సిపాలిటీ కాలువల్లో వ్యర్థాలు క్రమంతప్పకుండా తీయకపోడంతో దుర్వాసన వస్తుంది. జిల్లా ఎస్సీ కార్పొరేషన్ అధికారులు రుణం, రాయితీ కింద మంజూరు చేసిన సెప్టిక్ ట్యాంకు వినియోగించకుండా ఏళ్లుగా ఈ కాలనీలో పార్కింగ్ చేసి వదిలేశారు. అధికారులు పట్టించుకుంది లేదు. బుర్రిపాలెం రోడ్డు వెంట కొబ్బరి బొండాల వ్యర్థాలు పోయకుండా ఫెన్సింగ్ వేయించారు. దీని లోపల పిచ్చి మొక్కలు పెరిగి విష పురుగులు సంచరిస్తున్నాయి. వీటిని తొలగించాలని స్థానికులు కోరుతున్నారు.

ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య

తెనాలి టౌన్: తెనాలి మల్లెపాడు గేటు వద్ద రెండు రోజుల క్రితం రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్న వ్యక్తి పొన్నూరుకు చెందిన సిరాజ్ (38)గా గుర్తించినట్లు తెనాలి రైల్వే పోలీసులు ఆదివారం తెలిపారు. మృతుడు నీటి పారుదలశాఖ కార్యాలయంలో అటెండర్‌గా విధులు నిర్వహిస్తూ ఉండేవాడని, ఆర్థిక ఇబ్బందులతో ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారని వివరించారు.

అనాథ వృద్ధులకు అంత్యక్రియలు

తెనాలి టౌన్, న్యూస్‌టుడే: పట్టణ గంగానమ్మపేటలో రోడ్డు వెంబడి నివాసం ఉంటూ అనారోగ్యంతో మృతి చెందిన సుమారు 90 సంవత్సరాల వృద్ధురాలి అంత్యక్రియలను హెల్పింగ్ సోల్జర్స్ బృందం ఆదివారం నిర్వహించింది. అలాగే పట్టణ వహాబ్‌రోడ్డులోని ఒక దుకాణం అరుగుల మీద గుర్తు తెలియని సుమారు 70 సంవత్సరాల వృద్ధుడు మృతి చెంది ఆదివారానికి ఒక రోజు దాటిందని, స్థానికులు, పోలీసుల సూచనలతో అంత్యక్రియలు నిర్వహించినట్లు బృంద సభ్యులు తెలిపారు.

(c) eenadu

మంగళగిరి

• మంగళగిరి • తాడికొండ • ప్రత్తిపాడు

దాహం తీరింది

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడు, నాగుల పాడు, వరగాని గ్రామాలకు తాగునీటిని వాటర్ ట్యాంకులతో తెప్పించి రక్షిత నీటి పథకాల వడపోత బావులలో నింపారు. అక్కడి నుంచి కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్నారు. ఈ నెల 13న 'ఈనాడు'లో 'గ్రామాల్లో దాహం కేకలు' శీర్షికన ప్రచురితమైన కథ నానికి స్పందించి పంచాయతీ అధికారులు ఈ చర్యలు తీసుకున్నారు.

పీహెచ్‌సీ వైద్యురాలిగా సరిత

వట్టిచెరుకూరు, న్యూస్‌టుడే: వట్టిచెరుకూరు మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రెండో వైద్యులుగా సరిత బాధ్యతలు స్వీకరించారని ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శివాని ఆదివారం తెలిపారు. గుంటూరు ప్రభుత్వ సమగ్ర వైద్యశాలలో పనిచేస్తూ బదిలీపై ఇక్కడికి వచ్చారని తెలిపారు.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

మంగళగిరి: 80085 73111 ప్రత్తిపాడు: 99596 89564 తాడికొండ: 97053 99233

❖ ప్రత్తిపాడులో పాత పోస్టాఫీసు వద్ద పైపులైను లీకై నీరు వృథాగా పోతుందని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని స్థానికులు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈనెల 15న ప్రచురితమైన కథనానికి పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి షేక్. ఖాజా స్పందించి మరమ్మతులు చేయించారు.

❖ యనమదల జూనంచుండూరు రోడ్డులో నివాసాల మధ్య మురుగు నీరు పారుదల లేదని స్థానికులు మేమున్నాం... మీకు తోడుగా ద్వారా సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ నెల 15న ప్రచురితమైన కథనానికి పంచాయతీ కార్యదర్శి పి.శ్రీనివాసరావు స్పందించి కాల్వల పూడిక తీయించారు.– ప్రత్తిపాడు, న్యూస్‌టుడే

స్పందనకు వందనం

? నిడుముక్కలలో ఎస్సీ కాలనీలో వాటర్ ట్యాంక్ తాగునీటి కుళాయిల వద్ద గడ్డి, నాచు పెరిగింది. దుర్వాసన వస్తోంది. -గ్రామస్థులు

✔ ఆ ప్రాంతాన్ని కార్మికులతో పరిశుభ్రం చేయిస్తాం. స్వచ్ఛమైన నీటిని సరఫరా చేస్తాం. -సాయిలీల, ఈవోపీఆర్డీ, తాడికొండ, - తాడికొండ, న్యూస్‌టుడే

? తాడికొండ గ్రామం కొండ వెనుక బజారులో తాగునీటి పైపులైన్ పగిలింది. ప్రజలకు నీరు వృథాగా కాలువలో చేరుతుంది. -వాసు

✔ అక్కడి పైపులైన్‌కు మరమ్మతులు చేయిస్తాం.
-హరిబాబు, పంచాయతీ కార్యదర్శి

? ప్రత్తిపాడులో అద్దంకమ్మతల్లి ఆలయానికి వెళ్లే రోడ్డులో వీధి దీపం ఐదు రోజుల నుంచి వెలగడం లేదు. -స్థానికులు, ప్రత్తిపాడు

✔: వీధిదీపాలకు మరమ్మతులు చేయిస్తాం. అవసరమైతే కొత్తవి ఏర్పాటు చేస్తాం. –షేక్.ఖాజా, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి

? నడింపాలెంలో ముస్లిం ఏరియాలోని వీధుల్లో నివాసాల వద్ద వర్షపు నీరు నిలిచాయి. పూడిక తీయించాలి. –షేక్.అలీ

✔ కాల్వల పూడిక తీయించి వర్షపు నీరు నిల్వ లేకుండా పంపుతాం. –ఆర్‌జీఎస్‌కే మూర్తి, పంచాయతీ కార్యదర్శి

? ప్రత్తిపాడులో శ్రీ వీరభద్రస్వామి ఆలయం ఎదురు కాల్వలు పొంగి మురుగు నీరు రోడ్డుపై నిలుస్తోంది. – స్థానికులు

✔ కాల్వల పూడిక తీయించి మురుగు రోడ్డుపైకి చేరకుండా చర్యలు తీసుకుంటాం.–షేక్.ఖాజా, పంచాయతీ ఇన్‌ఛార్జి కార్యదర్శి
– ప్రత్తిపాడు, న్యూస్‌టుడే

? ఐనవోలు ఎస్సీ కాలనీలో సైడు కాలువల్లో మురుగు పేరుకుని అపరిశుభ్రంగా మారాయి. శుభ్రం చేయించాలని కోరుతున్నాం. –వీరయ్య

✔ పారిశుద్ధ్య కార్మికులను పంపి మురుగు కాలువలను శుభ్రం చేయిస్తాం. -సాంబిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి - తుళ్లూరు, న్యూస్‌టుడే

యనమదలలో వైద్య పరీక్షలకు వచ్చిన ప్రజలు

ముగిసిన కంటి వైద్య శిబిరం

యనమదల(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: రోటరీక్లబ్ ఆఫ్ గుంటూరు సెంధినీయల్ ఆధ్వర్యంలో శంకర వైద్యశాల సహకారంతో యనమదలలోని స్వచ్ఛభారత్ మిషన్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఉచిత కంటి వైద్యశిబిరం ముగిసింది. క్లబ్ అధ్యక్షులు పొనకల బాలసుబ్రహ్మణ్యం, కార్యదర్శి నవీన్ చక్రవర్తి శిబిరాన్ని పర్యవేక్షించారు. ప్రత్తిపాడు, యనమదల, ఈదులపాలెం, చౌడవరం, నడింపాలెం గ్రామాల నుంచి 85 మందికి కంటి పరీక్షలు చేసినట్లు శంకర వైద్యశాల ఏవో శ్రీనివాసరావు చెప్పారు. 36 మందిని శస్త్రచికిత్సల నిమిత్తం వైద్యశాలకు తీసుకెళ్లినట్లు పేర్కొన్నారు. క్లబ్ ప్రతినిధులు చిరంజీవి, కొమ్మినేని శ్రీనివాసరావు, యువత, స్థానికులు పాల్గొన్నారు.

తాడికొండ: గ్రామంలోని నార్త్ పాఠశాలలో తెదేపా నాయకులు ఎడ్డూరి ప్రసన్న, కనగాల బాబి సహకారంతో తుళ్లూరుకు చెందిన హాసినీ మల్టీస్పెషాలిటీ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. 42 మందికి కళ్లద్దాలు పంపిణీ చేశారు. 140 మందికి పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. 40 మందికి శస్త్రచికిత్సలు అవసరమని గుర్తించారు. కంటి ఆరోగ్యానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలను వైద్యులు వివరించారు. ప్రధానోపాధ్యాయుడు సామ్యుయేల్, వైద్యులు సునీల్, హుస్సేన్, హేమ, ప్రియాంక, ఇందు పాల్గొన్నారు.

ఘర్షణలో ఒకరికి గాయాలు

దుగ్గిరాల: స్థానిక చెన్నకేశవనగర్‌కు చెందిన వ్యక్తుల మధ్య ఆర్థికపరమైన లావాదేవీలకు సంబంధించి గత మూడు రోజులుగా ఘర్షణ జరుగుతోంది. ఈ నేపథ్యంలో చిట్టిబాబు అనే వ్యక్తి ఆదివారం సాయంత్రం పొలంలో పనిచేస్తుండగా అతనిపై కొందరు దాడిచేసి కొట్టినట్లు తెలిసింది. కత్తితో దాడిచేశారని అందుకే అతని కాలిపై లోతైన గాయమైందని అతని సంబంధీకులు చెబుతున్నారు. దీనిపై సమగ్ర వివరాలు రావాల్సి ఉందని, బాధితుడు తెనాలి ఆస్పత్రిలో ఉన్నందున అక్కడి సమాచారం మేరకు కేసు నమోదు చేస్తామన్నారు.

ఇక మోసాలకు చెల్లు!

స్త్రీనిధి రుణం చెల్లింపునకు ప్రత్యేక యాప్

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే

స్వయం సహాయక సంఘాల మహిళలకు స్త్రీనిధి బ్యాంకు ద్వారా రుణాన్ని అందించి ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది. తీసుకున్న రుణం తిరిగి చెల్లింపు సమయంలో యానిమేటర్లు, సీసీల ద్వారా అనేక అవకతవకలకు పాల్పడటంతో మోసాలు జరుగుతున్నాయి. వీటికి అడ్డుకట్ట వేసేందుకు రుణగ్రహీతలు ప్రతి నెలా ఎవరికి వారే నగదు రహితంగా వాయిదా చెల్లింపులు జరిపేలా ప్రత్యేక పేమెంటు యాప్‌ను కూటమి ప్రభుత్వం తీసుకురావాలని నిర్ణయించింది. ఇది అమలులోకి వస్తే మోసాలకు అడ్డుకట్టపడే అవకాశం ఉంది.

సభ్యురాలికి రూ.లక్ష వరకు రుణం

స్వయం సహాయక సంఘ సభ్యురాలికి స్త్రీనిధి బ్యాంకు ద్వారా రూ.లక్ష వరకు, 10 మంది సభ్యులున్న గ్రూపునకు రూ.5లక్షల వరకు గరిష్ఠంగా రుణాన్ని ఇస్తున్నారు. ఈ మొత్తాన్ని తిరిగి సభ్యురాలు 24 నెలలు లేదా 36 వాయిదాల్లో తిరిగి చెల్లించాల్సి ఉంది. రుణాన్ని తిరిగి చెల్లించేందుకు అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం పేటీఎం యంత్రాలను కొందరు యానిమేటర్లకు అందించింది. ఇవి సరిగా పనిచేయడం లేదని సాకులు చెబుతూ కొందరు యానిమేటర్లు మీ రుణాన్ని మేము చెల్లిస్తామంటూ సభ్యుల నుంచి నగదు తీసుకుంటున్నారు. మరికొందరు యానిమేటర్లు యూపీఐ యాప్‌ల ద్వారా నగదు తీసుకుని సభ్యురాలి రుణానికి తిరిగి చెల్లించడం లేదు. ఈ విషయం కొన్ని నెలలు గడిచినా తర్వాత రుణ బకాయిలు పేరుకున్నాయని తెలిసి సభ్యురాలు మోసపోతున్నారు. ఇలాంటి ఘటనలు నియోజకవర్గంలో చాలా జరిగాయి. గ్రూపు సభ్యులు చాలా మంది లెక్కలు తెలియక మోసపోతున్నారు. ఇలాంటి మోసాలను అరికట్టి మహిళలను ఆర్థికంగా నిలదొక్కుకునేలా చేసేందుకు కూటమి ప్రభుత్వం యాప్‌ను తీసుకువస్తోంది.

డ్వాక్రా మహిళలు

త్వరలోనే అందుబాటులోకి...

స్త్రీనిధి బ్యాంకు ద్వారా గ్రూపు సభ్యులు తీసుకున్న రుణాన్ని తిరిగి చెల్లించేందుకు ప్రత్యేక యాప్‌ను ప్రభుత్వం సిద్ధం చేస్తున్నది. ఈ యాప్ త్వరలోనే అందుబాటులోకి తీసుకువస్తున్నారు. సభ్యురాలు తీసుకున్న రుణం ఎంతో తెలుస్తుంది. వాయిదాను స్వయంగా చెల్లించుకోవచ్చు. అవకతవకలకు, మోసాలకు అడ్డుకట్టపడుతుంది.
-హర్ష వర్ధన్, ఏజీఎం, స్త్రీనిధి బ్యాంకు, గుంటూరు

సాగునీటి కాల్వల పూడిక తీతకు రూ.2.99 కోట్లు మంజూరు

ప్రత్తిపాడు, న్యూస్‌టుడే: ప్రత్తిపాడు నియోజకవర్గంలో సాగునీటి కాల్వల పూడిక తీత పనులు సాధ్యమైనంత త్వరలో చేపట్టాలని ఎమ్మెల్యే డాక్టరు బూర్ల రామాంజనేయులు అధికారులను ఆదేశించారు. గుంటూరులోని క్యాంపు కార్యాలయంలో పెదనందిపాడు బ్రాంచి కెనాల్, గుంటూరు ఛానల్, అప్పాపురం, వంకాయలపాడు మేజరు కాల్వలకు చెందిన ఇంజినీరింగ్ అధికారులతో ఆదివారం సమీక్ష జరిపారు. వంకాయలపాడు మేజరు కాల్వ పూడిక తీతకు రూ.1.12కోట్లు, పెదనందిపాడు బ్రాంచి కెనాల్ పరిధిలోని కాకుమాను మేజరు, మల్లాయపాలెం మేజరు కాల్వల పూడిక తీతకు రూ.37లక్షలు, గుంటూరు ఛానల్, అప్పాపురం కాల్వల పూడిక తీతకు రూ.1.50కోట్లు మంజూరైనట్లు అధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. కాల్వల పూడికతీత పనులను చేపట్టి ఖరీఫ్ నాటికి రైతులకు సాగు నీరు అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. పెదనందిపాడు బ్రాంచి కెనాల్ డీసీ ఛైర్మన్ కల్లూరి కుసుము, అప్పాపురం డీసీ ఛైర్మన్ సునీల్ చౌదరి, ఇంజినీరింగ్ అధికారులు డీఈలు, జేఈలు పాల్గొన్నారు.

డెయిరీ యూనిట్ పరిశీలన

పుల్లడిగుంట(వట్టిచెరుకూరు), న్యూస్‌టుడే: పుల్లడిగుంట గ్రామంలోని ఐదో మైలులో సీహెచ్ విజయ్ నిర్వహిస్తున్న డెయిరీ ఫాంను నాబార్డు డీడీఎం శరత్‌కుమార్, ఎల్‌డీఎం మహిపాల్‌రెడ్డిలు ఆదివారం సందర్శించారు. వీరు పశుపోషణకు ప్రభుత్వం అందిస్తున్న రాయితీలను ఈ సందర్భంగా వివరించారు.

పున్నమ చెరువు విచారణకు హాజరు కావాలి

తాడికొండ, న్యూస్‌టుడే: తాడికొండ అడ్డరోడ్డు సమీపంలో వివాదాస్పదంగా మారిన పున్నమ్మ చెరువు ఆక్రమణలపై విచారణకు అన్ని రాజకీయ పార్టీలు హాజరు కావాలని సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ముప్పాళ్ల శివశంకరరావు పిలుపునిచ్చారు. ఈ నెల 21న తాడికొండ పంచాయతీ కార్యాలయంలో పున్నమ్మ చెరువుపై జిల్లా ఉన్నతాధికారుల సమక్షంలో విచారణ జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వ్యవహారంపై ఏళ్ల తరబడి విచారణలు జరుగుతూనే ఉన్నాయి.

పాల్గొన్న కార్యకర్తలు, మాట్లాడుతున్న ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ, వేదికపై అబద్దయ్య, తెదేపా నాయకులు

మంత్రి లోకేశ్ సారథ్యంలో అభివృద్ధి పరుగులు: పంచుమర్తి

మంగళగిరి, న్యూస్‌టుడే: మంగళగిరి ఎమ్మెల్యే, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ సారథ్యంలో మంగళగిరిలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ఎమ్మెల్సీ పంచుమర్తి అనురాధ అన్నారు. మంగళగిరి మార్కెట్ యార్డు ఆవరణలో తెదేపా నియోజకవర్గ మినీ మహానాడు ఆ పార్టీ పరిశీలకులు ముమ్మడి వీర వెంకట సత్యనారాయణ అధ్యక్షతన ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను లోకేశ్ నెరవేస్తున్నారన్నారు. రైతులకు సాగునీటిని అందించేందుకు పెదవడ్లపూడి హైలెవల్ ఛానల్‌పై ఎత్తిపోతలు పథకాన్ని పూర్తిచేశారని, చేనేత వస్త్రాలకు ప్రపంచ స్థాయి మార్కెట్ కల్పించేందుకు వీవర్స్ శాలలను నెలకొల్పారన్నారు. సీఎం చంద్రబాబు సారథ్యంలో రూపుదిద్దుకుంటున్న ప్రజా రాజధాని అమరావతి తెలుగువారి ఖ్యాతిని ఇనుమడింపజేస్తుందన్నారు. మంగళగిరి అభివృద్ధికి సంబంధించి మరో మూడు తీర్మానాలను మహానాడు ఆమోదించింది.

వైకాపా హయాంలో రాష్ట్రం నాశనం..

గత ప్రభుత్వ హయాంలో ఎక్కడ చూసినా లిక్కర్, భూములు, ఇసుక మాఫియాలతో రాష్ట్రం అట్టుడికిపోయిందని అన్నారు. మహిళలపై దాడులు, అత్యాచారాలు, కిడ్నాప్‌లు గత వైకాపా ప్రభుత్వ హయాంలో చోటు చేసుకున్నాయని తెలిపారు. రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన వ్యక్తి జగన్‌మోహన్‌రెడ్డి అని విమర్శించారు. పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, తెదేపా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు, దుగ్గిరాల మండల అధ్యక్షురాలు శ్రీఅనిత, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు ముమ్మడి సత్యనారాయణ, మార్కెట్ యార్డు ఛైర్మన్ జవ్వాది కిరణ్‌చంద్, మంగళగిరి, తాడేపల్లి, దుగ్గిరాల పార్టీ నాయకులు, తెలుగు మహిళా నాయకులు పాల్గొన్నారు. తొలుత నాయకులు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.

రాష్ట్రాభివృద్ధికి సీఎం చంద్రబాబు కృషి

పట్టాభిపురం, న్యూస్‌టుడే: మహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసే దిశానిర్దేశంతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. తెదేపా జిల్లా కార్యాలయంలో ప్రత్తిపాడు నియోజకవర్గ మినీ మహానాడు జరిగింది. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ అయిదు సంవత్సరాల వైకాపా అరాచక పాలన నుంచి విముక్తి కల్పించిన ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించేందుకు చంద్రబాబు అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అహర్నిశలు శ్రమిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అయిదు మండలాలతోపాటు గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టాం. యువతకు 20 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చంద్రబాబు ప్రణాళిక రూపొందించుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగుతున్నారన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడప గడపలో జరిగే మహానాడుకు వేలాదిగా తెదేపా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పరిశీలకురాలు భీమినేని వందనాదేవి, తెదేపా నాయకులు కొల్లా వీరయ్యచౌదరి, గింజుపల్లి వెంకటేశ్వరరావు, కల్లూరి శ్రీనివాసరావు, నక్కల అగస్టీన్, జంపని హనుమంతురావు, తాతిరెడ్డి లక్ష్మారెడ్డి, ఇమ్మడి మల్లికార్జునరావు, మన్నవ పూర్ణచంద్రరావు, నువ్వుల సునీల్, గింజుపల్లి శివరాంప్రసాద్, నల్లపనేని విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

పొంచి ఉన్న ప్రమాదం

పెదనందిపాడు ఎస్సీ కాలనీలో లూథరన్ చర్చి సమీపంలో రహదారికున్న కల్వర్టుపై నెర్రెలిచ్చి ప్రమాదకరంగా తయారైంది. ద్విచక్రవాహనాల వారు ఇక్కడ తరచూ ప్రమాదానికి గురవుతున్నారు. కొత్తగా రహదారిని వచ్చేవారు ఇబ్బంది పడుతున్నారు. అక్కడ వెంటనే మరమ్మతులు చేసేందుకు పంచాయితీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.
– న్యూస్‌టుడే, పెదనందిపాడు

ప్రమాదకరంగా నీటి గోతులు

సీఆర్డీఏ పరిధిలో రాజధాని గ్రామం అనంతవరం, నెక్కల్లు మధ్యలో నీటితో నిండిన గోతులు ప్రమాదకరంగా మారాయి. వీటి వద్ద సూచిక, ప్రమాద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయలేదు. ప్రమాదాలు జరగకుండా రక్షణ చర్యలు తీసుకోలేదు. పశువుల కాపరులు వాటిల్లో గేదెలను వదులుతున్నారు. గతంలో రాజధాని నిర్మాణ పనుల్లో భాగంగా ఆ ప్రాంతంలో పెద్ద పెద్ద గోతులు తవ్వి మట్టిని తీశారు. ఆ తరువాత వైకాపా ప్రభుత్వం నిర్మాణ పనులు నిలిపివేయటంతో గోతులను పట్టించుకోలేదు. గతంలో నెక్కల్లు సమీపంలో నీటి గోతుల్లో పడి విద్యార్థి మృతి చెందాడు. సీఆర్డీఏ అధికారులు, గుత్తేదారు సంస్థలు స్పందించి నీటి గోతుల వద్ద రక్షణ చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు. –న్యూస్‌టుడే, తుళ్లూరు

సూచిక.. తికమక

రావిపాడు వద్ద..

రోడ్లు, భవనాల శాఖకు చెందిన రోడ్డు పక్కన ఏర్పాటు చేసిన సూచికలు వంగిపోయాయి. గత వైకాపా ప్రభుత్వం రోడ్లను పట్టించుకోలేదు. కనీసం సరిచేద్దామనే ఆలోచన చేయలేదు. పెదనందిపాడు మండలం అబ్బినేనిగుంటపాలెం నుంచి ప్రత్తిపాడు మండలం వంగిపురం వరకు ఉన్న ఆర్అండ్‌బీ రోడ్డు పక్కన సూచికలు పక్కకు ఒరిగి చెట్ల మధ్యలో ఉన్నాయి. మలుపులు, ఊరి పేర్లతో ఉన్న ఈ సూచికలు కనిపించకపోవడంతో కొత్తగా వచ్చే వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. - ప్రత్తిపాడు, న్యూస్‌టుడే

కారు-ద్విచక్రవాహనం ఢీ: ఇద్దరికి గాయాలు

ఫిరంగిపురం, న్యూస్‌టుడే: రోడ్డు ప్రమాదంలో ఒకరికి తీవ్ర గాయాలు, మరొకరికి స్వల్ప గాయాలైన ఘటన ఫిరంగిపురంలో ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. ఫిరంగిపురం మార్నింగ్ స్టార్ కళాశాల సమీపంలో గుంటూరు వెళ్తున్న కారు ఎదురుగా వస్తున్న ద్విచక్రవాహనం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న ఇద్దరిలో ఒకరికి తీవ్ర గాయాలు.. మరొకరికి స్వల్పగాయలయ్యాయు. వారిని చికిత్స నిమిత్తం గుంటూరులోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

వరుస చోరీలు.. జనం బెంబేలు

గ్రామీణ వాసుల ఆవేదన

పెదనందిపాడు, న్యూస్‌టుడే

పరిటాలవారిపాలెంలో రాత్రి వేళలో కాపలా కాస్తున్న స్థానికులు (పాత చిత్రం)

వరుస చోరీలతో రావిపాడు గ్రామస్థులు బెంబేలెత్తిపోతున్నారు. గత నెలలో గ్రామంలోని పోలేరమ్మ ఆలయంలో అమ్మవారి వెండి, బంగారు ఆభరణాలు దొంగలు అపహరణకు గురయ్యాయి. రెండు రోజుల క్రితం గ్రామ పడమర వైపు ఉన్న ఓ ఇంటిలోకి దొంగలు ప్రవేశించి తాళాలు పగలకొట్టి నగదు, ఆభరణాలు అపహరించారు. దొంగలు తెచ్చుకున్న ఉలి, సుత్తి అక్కడే వదిలివేసి వెళ్లారు. గ్రామ తూర్పువైపు నున్న మరో ఇంటిలోనికి గేట్ తీసి దొంగలు ప్రవేశించి సంచరిస్తుడంతో ఆ ఇంట్లోని వ్యక్తి ఫోన్ ద్వారా గ్రామస్థులకు సమాచారం ఇచ్చాడు. వారు అక్కడకు చేరుకునేలోపే దొంగలు ద్విచక్రవాహనంపై వంగిపురం వైపు పరారయ్యారు. ఉప్పలపాడులో ఇంటి ముందు నిలిపిన స్కూటీని గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు.

గ్రామస్థుల జాగారం..

దొంగతనాల నేపథ్యంలో ఊరు విడిచి బంధువుల ఇళ్లకు వెళ్లాలన్నా గ్రామస్థులు జంకుతున్నారు. పరిటాలవారిపాలెంలో కూడా దొంగలు సంచరిస్తుండడంతో రాత్రిళ్లు జాగారం చేయవలసి వస్తుందని కొందరు చెబుతున్నారు. రెండు రోజుల క్రితం దేవరపల్లికి చెందిన ఓ వ్యక్తిని పరిటాలవారిపాలెం వద్ద ఆగంతకులు అడ్డగించారు. అతను ఎలాగో తప్పించుకుని ఊళ్లోకి చేరుకోగలిగాడు. పోలీసులు దృష్టిసారించి రాత్రి వేళల్లో గ్రామంలో నిఘా ఏర్పాటు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

ఎల్‌హెచ్‌ఎంఎస్ వినియోగించుకోండి..

సెలవులకు లేదా శుభకార్యాల నిమిత్తం ఎక్కువ రోజులపాటు బంధువుల ఇళ్లకు వెళ్తుంటే స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సమాచారం ఇవ్వాలి. ఎల్‌హెచ్‌ఎంఎస్ (లాక్డ్ హౌస్ మానిటరింగ్ సిస్టమ్) ద్వారా కెమెరాలు ఏర్పాటు చేస్తాం. ఒక వేళ ఎవరైనా దొంగ వస్తే పోలీస్ కంట్రోల్ రూమ్‌కి తెలుస్తుంది. దీంతోపాటు గ్రామాల్లోని ప్రధాన కూడళ్లలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలి.
- మధూపవన్, ఎస్సై, పెదనందిపాడు

రోడ్డు బాగు చేయరూ..!

ఈమని నుంచి మున్నంగి వెళ్లే రహదారి అంతా గుంతలమయంగా మారింది. ప్రస్తుతం కురుస్తున్న కొద్దిపాటి వర్షానికే రోడ్డు మీద వెళ్లడం కష్టంగా మారుతోంది. దాదాపు ఐదు నెలల క్రితం రోడ్డు వేసేందుకు తవ్వారు. ఆ తర్వాత పట్టించుకున్న నాథుడు లేరు. దీంతో ఆ దారిన వెళ్లే ప్రజలంతా అవస్థలు పడుతున్నారు. దుగ్గిరాల, కొల్లిపర రెండు మండలాలకు ఈ మార్గం అనుసంధానంగా ఉంది. – న్యూస్‌టుడే, దుగ్గిరాల

విజయ నినాదం.. తిరంగా దరహాసం

మంగళగిరి, న్యూస్‌టుడే: 'భారత్ మాతాకీ జై' నినాదం మంగళగిరి పురవీధుల్లో మారుమోగింది. 'ఆపరేషన్ సిందూర్' విజయవంతం కావడంతో త్రివిధ దళాలకు సంఘీభావంగా మంగళగిరిలో తెదేపా ఆధ్వర్యాన తిరంగా యాత్ర ఆదివారం సాయంత్రం నిర్వహించారు. మెయిన్ బజారు, పాతకూరగాయల మార్కెట్ నుంచి గాంధీచౌక మీదుగా సాగిన ర్యాలీకి మండలి చీఫ్ విప్ పంచుమర్తి అనురాధ, పద్మశాలీ కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య, తెదేపా పార్లమెంటు ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు నాయకత్వం వహించారు. యుద్ధంలో వీర మరణం పొందిన సైనికులకు ఈ సందర్భంగా నివాళులర్పించారు. నాయకులు మాట్లాడుతూ ఉగ్రమూకలు, వాటిని పోషిస్తున్న పాకిస్థాన్‌కు దీటైన జవాబు చెప్పిన భారత సైన్యానికి ప్రజలంతా రుణపడి ఉన్నామన్నారు. సైనికుల ధైర్యం..త్యాగం వెలకట్టలేదని కొనియాడారు.

యాత్రలో ఎమ్మెల్సీ అనురాధ, అబద్దయ్య, శ్రీనివాసరావు తదితరులు

మేడికొండూరు, న్యూస్‌టుడే: 'ఆపరేషన్ సిందూర్' విజయానికి మద్దతుగా మేడికొండూరు గ్రామంలో కూటమి నాయకులు ఆదివారం తిరంగా యాత్ర నిర్వహించారు. భాజపా మండలాధ్యక్షుడు పెద్ది రమేష్, జనసేన పార్టీ అధ్యక్షుడు నాగబాబు, నాయకులు సైదయ్య, తెదేపా నాయకులు శివ, ఎలమంద, వెంకటరమణ, గోపి పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా జనసేన

మంగళగిరి, న్యూస్‌టుడే: జనసేన పార్టీ ఎల్లప్పుడూ కార్యకర్తలకు అండగా ఉంటుందని ఆ పార్టీ మంగళగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి, ఏపీ ఎంఎస్ఐడీసీ ఛైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. మంగళగిరి పార్టీ కార్యాలయంలో ఆదివారం ఆ పార్టీ అధినేత, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్ పంపిన లేఖలతోపాటు క్రియాశీలక సభ్యత్వ కిట్లను జనసేన వాలంటీర్లకు పంపిణీ చేశారు. సోమవారం నుంచి పార్టీ వాలంటీర్లు కార్యకర్తల ఇళ్లకు వెళ్లి వీటిని అందజేయనున్నారని చిల్లపల్లి తెలిపారు. సభ్యత్వం తీసుకున్న వారు ప్రమాదవశాత్తు మరణిస్తే వారికి రూ.5 లక్షలు బీమా అందిస్తూ భరోసా కల్పిస్తున్నట్లు వివరించారు. పర్వతం మధుసూదనరావు, నగర అధ్యక్షుడు వెంకట మారుతీరావు, తాడేపల్లి, సామల నాగేశ్వరరావు, పసుపులేటి శ్రీనివాసరావు, మురళీకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

మంగళగిరిలో వాలంటీర్లకు సభ్యత్వ కిట్లు పంపిణీ చేస్తున్న చిల్లపల్లి శ్రీనివాసరావు

పేరేచర్లలో బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో..

తాడికొండ, న్యూస్‌టుడే: మేడికొండూరు మండలం పేరేచర్ల గ్రామంలో జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బోనబోయిన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్యంలో జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ చేశారు. మాదిగ కార్పొరేషన్ డైరెక్టర్ బేతపూడి విజయ్‌శేఖర్, తుళ్లూరు మండలం జనసేన పార్టీ అధ్యక్షుడు యర్రగోపు నాగరాజు, జిల్లా కార్యదర్శి జ్యోతి, మేడికొండూరు మండల అధ్యక్షులు నాగబాబు పాల్గొన్నారు.

పెదనందిపాడు: అలంకరణలో అమ్మవారు, పూజలో మహిళలు

జగజ్జనని..జయములివ్వు

పెదనందిపాడు, న్యూస్‌టుడే: పెదనందిపాడులో పోలేరమ్మ తిరునాళ్లలో భాగంగా ఆదివారం ఆలయ కమిటీ, గ్రామస్థుల ఆధ్వర్యంలో అమ్మవారికి మల్లెపూల పూజ నిర్వహించారు. వేదపండితులు నూతలపాటి సునీల్, కె. రాఘవాచార్యులు శాస్త్రోక్తంగా ఈ క్రతువు జరిపించారు. మధ్యాహ్నం భారీ అన్నసమారాధన ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆలయాన్ని విద్యుత్తు దీపాలతో శోభాయమానంగా అలంకరించారు.

ఆంజనేయస్వామికి పూజలు

ఏటుకూరు(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: ఏటుకూరు జాతీయ రహదారి వెంట ఉన్న 79 అడుగుల శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు రాజ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో హోమాలు, కలశ అభిషేకాలు నిర్వహించారు. ఆంజనేయస్వామి ప్రత్యేక అలంకరణలో ఆకట్టుకున్నారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బండారు సాంబశివరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. హనుమ దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.

చదువుల తల్లికి వందనం

దుగ్గిరాల, న్యూస్‌టుడే: కంఠంరాజు కొండూరు మహంకాళి అమ్మవారిని ఆదివారం సరస్వతీదేవిగా అలంకరించారు. దాదాపు ఐదు వేల మంది అమ్మవారిని దర్శించుకున్నారు. తమ మొక్కులు చెల్లించుకున్నారు. అమ్మవారి ఆలయ పునఃప్రతిష్ఠా మహోత్సవాల సందర్భంగా రోజుకు ఒక అలంకరణ చేస్తున్నారు. ❖ అమ్మవారికి పుట్టిల్లు కంఠంరాజుకొండూరు నుంచి ఆదివారం చీరె-సారె తీసుకెళ్లారు. తొలుత శక్తీశ్వరస్వామి ఆలయంలో పూజలు చేసి అక్కడి నుంచి గ్రామంలో ప్రదర్శన నిర్వహించారు. దాదాపు రెండు కిలోమీటర్లు గుడి వరకూ నడిచి అమ్మవారికి సారె సమర్పించారు. ఈవో సునీల్‌కుమార్, వంశపారంపర్య ధర్మకర్త దేవభక్తుని రంగప్రసాద్, సుబ్బయ్య, అర్చకులు ఉన్నారు.

(c) eenadu

గుంటూరు తూర్పు

21 నుంచి గంగానమ్మతల్లి కొలుపులు

పట్నంబజారు: చౌత్రాసెంటర్ గంజిబజారులోని గంగానమ్మతల్లి దేవస్థానంలో ఈనెల 21వ తేదీ నుంచి అమ్మవారి నాల్గో కొలుపులు నిర్వహిస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు ఒక ప్రకటనలో తెలిపారు. 21వ తేదీ ఉదయం 9 గంటలకు అమ్మవారికి ప్రత్యేక అభిషేకాలు, అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పణ, ప్రత్యేక పూజలు నిర్వహిస్తామన్నారు. సాయంత్రం 6 గంటలకు అమ్మవారి ఉత్సవ విగ్రహం ఊరేగింపు, 22వ తేదీ రాత్రి 7 గంటలకు పేదలకు అన్నదానం నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు.

ధర వరలు



ఎన్టీఆర్ రైతుబజారులో ధరలు నిన్నటివి... (కిలో ఒక్కింటికి రూ.ల్లో) టమాట 15, వంగ 17, బెండ 19, పచ్చిమిర్చి 26, కాకర 33, క్యారెట్ 28, క్యాబేజీ 18, బీర 20, దొండ 18, బంగాళదుంప 28, ఉల్లిపాయలు 20, గోరుచిక్కుళ్లు 30, దోస 18, పొట్ల 22, పెద్ద చిక్కుళ్లు 50, చామదుంప 44, మునగ 7, గోంగూర 8, తోటకూర 10, కొత్తిమీర 25, బీట్‌రూట్ 28, కీర 39, క్యాప్సికం 55, అల్లం 40, ఫ్రెంచి బీన్స్ 80, సొర 14, అరటి 7

-న్యూస్‌టుడే, పట్నంబజారు

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

94406 38515, 80085 73097

స్పందనకు వందనం

☛ మంగళదాస్‌నగర్ రెండో లైన్ సైడు కాల్వల్లో పూడికలు చేరి మురుగు పారుదలకు ఆటంకం కలుగుతుందని స్థానికులు అనీల్ 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా శానిటరీ సూపర్‌వైజర్ అయూబ్‌ఖాన్‌కు తెలియజేయడంతో ఆయన సిబ్బందితో పూడికలు తీయించారు.

☛ సీతానగర్ మొదటిలైన్‌లో ఇళ్ల మధ్య ఖాళీ స్థలాల్లో పిచ్చి మొక్కలు పెరిగి పాములు వస్తున్నాయని స్థానికులు ప్రజారోగ్య విభాగం అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో స్థానిక వార్డు సచివాలయం కార్యదర్శులతో అపరిశుభ్ర ఖాళీ స్థలాల యజమానులకు వెంటనే శుభ్రం చేయించాలని నోటీసులు ఇచ్చారు.

☛ సాయినగర్ ప్రధానరోడ్డులో చెత్తకుప్పలు, చెట్ల కొమ్మలు రెండ్రోజులుగా తీయకపోవడంతో వీధులు అపరిశుభ్రంగా ఉన్నాయని స్థానికులు అజయ్ శానిటరీ సూపర్‌వైజర్ రాంబాబు దృష్టికి తీసుకెళ్లడంతో ఆయన సిబ్బందితో చెత్తకుప్పలు తీయించి తరలించారు. - **న్యూస్‌టుడే, నగరపాలకసంస్థ**

ఉచిత వైద్య శిబిరం

శిబిరంలో పాల్గొన్న డాక్టర్ మద్ది వినోద్‌కుమార్, కె.వీరు, నీలిమ, అచ్యుత నిరంజన్

పట్నంబజారు, న్యూస్‌టుడే: ప్రతి ఒక్కరూ ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలని డాక్టర్ మద్ది వినోద్‌కుమార్ అన్నారు. ఐడియా రాకెట్, అమృత హస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో ఆదివారం గుంటగ్రౌండ్స్ సెంటర్‌లోని ఫ్యాన్సీ అసోసియేషన్ హాల్‌లో జరిగిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన మాట్లాడారు. ప్రస్తుత పరిస్థితుల్లో శారీరక శ్రమ తగ్గటం వల్ల రోగాల బారిన పడుతున్నారన్నారు. ఛాంబర్ అధ్యక్షుడు యేల్చూరి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సేవా సంస్థలు ఏర్పాటు చేసే ఉచిత వైద్య శిబిరాల్ని పేదలు వినియోగించుకోవాలన్నారు. వైద్యులు ఉప్పుటూరి హేమంత్, దుంప శ్రీనివాసరెడ్డి, ఇర్ఫాన్, శిరీషలు పేదలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ ఈరంటి వరప్రసాద్, కె.వీరు, నీలిమ, విజయ్ కుమార్, అచ్చుత నిరంజన్, గణపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆయుర్వేదానికి ఆదరణ

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: మారుతున్న కాలంతోపాటు ఆయుర్వేదానికి ప్రస్తుతం ఆదరణ పెరుగుతోందని ఆయుర్వేద వైద్యులు నాగేంద్ర తెలిపారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థలో ఆదివారం నిర్వహించిన ఆరోగ్య సభలో నాగేంద్ర మాట్లాడుతూ అనేక ఆరోగ్య సమస్యలకు ఈ భారతీయ సంప్రదాయ వైద్యం చక్కగా పనిచేస్తుందన్న నమ్మకం ప్రజల్లో అధికమవుతోందన్నారు. ఆధునిక వైద్య విధానాలు మనిషికి వచ్చిన జబ్బును తగ్గించడంపై దృష్టి సారిస్తాయన్నారు. ఆయుర్వేదం వ్యాధిని నివారించడంతోపాటు రోగ నిరోధక వ్యవస్థను పెంచడానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. సమావేశంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డితోపాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

యూజీడీ పనులు గాడిలో పడేనా..?

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే

భూగర్భ మురుగునీటి వ్యవస్థ పక్కాగా ఉంటేనే పారిశుద్ధ్య సమస్యలకు చెక్ పడటంతోపాటు ప్రజారోగ్యం పదిలంగా ఉంటుంది. దీన్ని దృష్టిలో ఉంచుకునే 2017లో నాటి తెదేపా ప్రభుత్వం కేంద్ర సహకారంతో గుంటూరుకు భూగర్భ మురుగునీటి వ్యవస్థ (యూజీడీ) నిర్మాణానికి రూ. 903 కోట్లతో పనులు ప్రారంభించారు. నాడు దశల వారీగా చేపడుతూ యూజీడీ కోసం నగరంలో పశ్చిమ నియోజకవర్గం, విలీన గ్రామాల్లో ప్రాంతాల్లో రహదారుల తవ్వకాలు చేసి ఎన్నో వ్యయప్రయాసల కోర్చి 55 శాతం పనులు పూర్తి చేశారు. ప్రధాన, అంతర్గత వీధుల్లో పైపులైన్ల ఏర్పాటుతోపాటు, మ్యాన్‌హోల్స్, ఇన్‌స్పెక్షన్ చాంబర్‌ల నిర్మాణ పనులు చేశారు. ఈ సమయంలోనే 2019లో ఎన్నికలు వచ్చి ప్రభుత్వం మారడంతో పనులు అర్థాంతరంగా ఆగిపోయాయి. వైకాపా రివర్స్ పాలనలో గుత్తేదారులకు చెల్లింపులు చేయకపోవడంతో పనులు పూర్తిగా నిలిపివేసి అప్పుడు ఉన్న స్థితిలోనే వెళ్లిపోయారు. మళ్లీ ఇప్పటి వరకు పనులు ప్రారంభించిన దాఖలాలేదు.

లాలాపేటలోని ఓ వీధిలో మ్యాన్‌హోల్ నుంచి రోడ్డుపై చేరిన మురుగు

తూర్పులో సమస్యలు తీవ్రం

యూజీడీ పనులు ప్రారంభించి 55 శాతం మేర పూర్తి యినా అవన్నీ పశ్చిమం, విలీన గ్రామాల్లో ఎటువంటి జనాభా నివాసాలు లేని నగర శివారు వెంచర్లలోనే చేశారు. తూర్పు నియోజకవర్గంలో పనులు ప్రారంభించలేదు. నియోజకవర్గంలో ఎక్కువగా వీధులు చిన్నవిగా వెడల్పు 10 అడుగులు అంతకంటే తక్కువగా ఉండటంతో పనులు చేసేందుకు కష్టతరంగా ఉంటుందని ముందుగా పశ్చిమ నుంచి ప్రారంభించారు. ఐదు సీవరేజ్ ట్రిట్‌మెంట్ ప్లాంట్లు (ఎస్టీపీ) నిర్మాణానికి సంబంధించి నాలుగు ప్రారంభించారు. అవి కూడా నిర్మాణ దశలోనే ఆగిపోయాయి. తూర్పు నియోజకవర్గంలో ఇప్పటికే ఉన్న పాత యూజీడీ కింద వేలాది గృహ కనెక్షన్లు ఉన్నాయి. ఎప్పుడో నాలుగు దశాబ్దాల కిందట వేసిన పైపులైను నిర్మాణాలు కావడంతో శిథిలావస్థకు చేరి నిత్యం సమస్యలు వస్తున్నాయి. మ్యాన్‌హోల్స్ పొంగడం, ఇళ్లలోని మురుగు బయటకు వెళ్లకపోవడం వంటి అనేక ఫిర్యాదులు జీఎంసీ విభాగానికి వస్తున్నాయి. ఈ సమస్యలన్నింటిని పరిష్కరించాలంటే నూతన యూజీడీ వ్యవస్థలో అభివృద్ధి పనులు చేపట్టి పూర్తి చేయాల్సి ఉందని పలువురు కోరుతున్నారు.

యూజీడీ నిధులు	: రూ.903 కోట్లు
పైపులైన్లు వేసింది	: 505.08 కి.మీ
వేయాల్సిన పైపులైన్లు	: 1,083 కి.మీ
మ్యాన్‌హోల్స్ నిర్మాణం పూర్తయినవి	: 20,376
వేయాల్సింది	: 43,574
ఇన్‌స్పెక్షన్ ఛాంబర్స్ నిర్మించినవి	: 22,247
నిర్మించాల్సినవి	: 87,148

ఏటుకూరురోడ్డులో ఎస్టీపీ కోసం నిర్మించిన కట్టడం అసంపూర్తిగా..

ప్రతిపాదనలు పంపాం

గత వైకాపా పాలనలో భూగర్భ డ్రెయినేజీ వ్యవస్థ పనులను పూర్తిగా నిలిచివేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక యూజీడీలో జరిగిన పనులు. చేయాల్సిన వాటి గురించి ప్రతిపాదనలు తయారు చేసి పంపాం. పలు సమావేశాల్లో కూడా ఈ అంశం చర్చకు వచ్చింది. ప్రభుత్వం నుంచి నిధులు కేటాయింపులు జరిగాక ముందుగా తూర్పు నియోజకవర్గంలో పనులు ప్రారంభించి చేయాల్సి ఉంది. ఇక్కడ పాతయూజీడీ వ్యవస్థ పూర్తిగా శిథిలావస్థకు వచ్చి తరచూ సమస్యలు వస్తున్నాయి. - **మహమ్మద్ నసీర్, తూర్పు ఎమ్మెల్యే**

తాగునీటి సరఫరాకు అంతరాయం నేడు

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: తక్కెళ్లపాడు తాగునీటి శుద్ధి ప్లాంటు వద్ద ఎయిర్ వాల్వ్‌కు పడిన లీకులకు మరమ్మతులు చేయాల్సి నందున సోమవారం సాయంత్రం పలుప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని కమిషనర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని నెహ్రూనగర్, శారదాకాలనీ, వసంతరాయపురం, హెచ్‌ఎల్‌ఆర్, ఐపీడీ కాలనీ, స్తంభాలగరవు, గుజ్జనగుండ్ల, విద్యానగర్, హనుమయ్యనగర్, ఏటి.అగ్రహారం, రెడ్డిపాలెం, గోరంట్ల, అడవితక్కెళ్లపాడు, రాజీవ్‌గాంధీనగర్, కోర్టు కాంపౌండ్, మిర్చియార్డు, హౌసింగ్‌బోర్డు కాలనీ, శ్యామలానగర్ పరిధిలోని రిజర్వాయర్‌లకు సాయంత్రం సరఫరా పాక్షికంగా ఉంటుందని తెలిపారు.

ప్రజాఫిర్యాదుల స్వీకరణ..

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: స్థానిక సమస్యలు, ఫిర్యాదుల అర్జీలు స్వీకరించేందుకు సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని కమిషనర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా 9.30 నుంచి 10.30 వరకు డయల్ యువర్ కమిషనర్ (0863- 2224202) ఉంటుందన్నారు. తర్వాత కౌన్సిల్ హాల్‌లో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ ఉంటుందని పేర్కొన్నారు.

ట్రాఫిక్ ఎస్ఐగా రబ్బానిఖాన్ బాధ్యతల స్వీకరణ

పట్నంబజారు, న్యూస్‌టుడే: తూర్పు విభాగపు ట్రాఫిక్ ఎస్.ఐ.రవీంద్ర నగరంపాలేనికి బదిలీ అయ్యారు. ఎస్‌బీలో విధులు నిర్వర్తిస్తున్న పఠాన్ రబ్బానిఖాన్ ట్రాఫిక్ ఎస్ఐగా ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. ఏఆర్‌లో ఉన్న పి. పెద్దిరాజు, మదన్‌మోహన్‌లు తూర్పు విభాగపు ట్రాఫిక్ పోలీసుస్టేషన్‌లో ఆర్ఎస్ఐలుగా బాధ్యతలు స్వీకరించారు.

'కూటమి ఎన్నికల హామీలన్నీ అమలు'

కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ సీఎం చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వరుస క్రమంలో అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే రూ.4 వేల పింఛను, ఉచిత గ్యాస్ పథకం, అన్నక్యాంటీన్లు అమలులో ఉన్నాయన్నారు. జూన్ నెలలో రైతులకు అన్నదాత సుఖీభవ, విద్యార్థులకు తల్లికి వందనం పథకాల అమలుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

ఆర్యవైశ్యుల సేవలు స్ఫూర్తిదాయకం

పేదలకు పింఛన్లు అందజేస్తున్న తటపర్తి రాంబాబు

పట్నంబజారు, న్యూస్‌టుడే: పేదల్ని ఆదుకొనేందుకు ఆర్యవైశ్యులు ఎల్లవేళలా ముందు వరుసలో ఉంటారని ఆర్య వైశ్య అఫిషియల్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ (అవోపా) రాష్ట్ర అధ్యక్షుడు తటపర్తి రాంబాబు అన్నారు. పట్నంబజారులోని సంస్థ కార్యాలయంలో ఆదివారం 108 మంది పేదలకు ఒక్కొక్కరికి రూ.500 చొప్పున పింఛన్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ ఈ తరహా సేవల్ని అందరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అర్హులైన పేదలు సేవా సంస్థలు అందించే సేవల్ని వినియోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించేందుకు ప్రణాళికలు రూపొందించామన్నారు. కార్యక్రమంలో రాచపూడి సుబ్బారావు, కె.వి.బ్రహ్మం, చింత వసంత కల్పన, రాధాకృష్ణయ్య, మహంకాళి శ్రీనివాసరావు, మద్దిసాయి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా హనుమజ్జయంతి ఉత్సవాలు ప్రారంభం

ధ్వజస్తంభం వద్ద ప్రత్యేక అలంకరణ

ఉత్సవ విగ్రహాలను తీసుకొస్తున్న అర్చకులు, ఈవో సుభద్ర, హనుమాన్ దీక్షా సమాజం సభ్యులు, భక్తులు

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కొత్తపేట నాజ్‌సెంటర్‌లోని ఆంజనేయస్వామి దేవస్థానంలో ఆదివారం హనుమజ్జయంతి ఉత్సవాలు వైభవంగా ప్రారంభించారు. ఉదయం ఆలయ అర్చకులు నరసింహాచార్యులు బృందం స్వామివార్లకు విశేష పూజ, పంచామృతాభిషేకాలు నిర్వహించారు. రాత్రి విశ్వక్సేన పూజ, పుణ్యాహవచన, అఖండ దీపారాధన, అంకురార్పణ, సహస్రదీపాలంకరణ కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ ఈవో, సహాయ కమిషనర్ సుభద్ర ఉత్సవ ఏర్పాట్లు పర్యవేక్షించారు. హనుమాన్‌దీక్షా సమాజం అధ్యక్షుడు వెంకటసుబ్బారావు, సభ్యులు నాగేశ్వరరావు, ప్రసాద్, రమేష్, వెంకటరమణ, మారుతి, సుబ్రమణ్యం, బాపిరాజు పాల్గొన్నారు.

గర్భాలయంలో స్వామి

సైడు కాలువలు లేక అవస్థలు

కింగ్స్ హోటల్ నుంచి చౌత్రాసెంటర్‌కు వెళ్లే దారిలో సైడు కాలువలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. నివాస గృహాల మధ్య సైడు కాలువలు నిర్మించాలని పలుమార్లు అధికారులకు విన్నవించుకున్నా ఎటువంటి చర్యలు తీసుకోవటం లేదని ఆ ప్రాంతవాసులు వాపోతున్నారు. కాలువలు లేని కారణంగా మురుగు స్తంభించటంతో దోమలు పెరిగి స్థానికులు రోగాల బారిన పడుతున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి ఈ ప్రాంతంలో సైడు కాలువలు నిర్మిస్తే తమ కష్టాలు తీరుతాయని ఆ ప్రాంతవాసులు కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, పట్నంబజారు**

స్తంభం.. ఏ క్షణంలోనైనా..

నెహ్రూనగర్ రిజర్వాయర్ సమీపంలోని విద్యుత్తు స్తంభం పగిలిపోయి ప్రమాదకరంగా మారింది. సంవత్సరాల కిందట ఏర్పాటు చేసిన సిమెంట్ స్తంభం కింది భాగం సగం పగిలిపోయింది. దానిపై ఇళ్లకు సరఫరా చేసే హైవపర్ విద్యుత్తు తీగలు ఉన్నాయి. స్తంభం పక్కకు ఒరిగిపోయి ఉండటంతో ఎప్పుడు ఏం జరుగుతుందో అని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

- **న్యూస్‌టుడే, నెహ్రూనగర్**

ప్రమాదకరంగా విద్యుత్తు బాక్స్

బస్టాండు సెంటర్‌లోని ఎన్టీఆర్ ఐలాండ్‌లో విద్యుత్తు బాక్స్ ప్రమాదకరంగా మారింది. దాదాపు ఆరు నెలల నుంచి ఈ బాక్స్‌లో వైర్లు బయటకు కనిపిస్తున్నా ఎవరూ పట్టించుకోవటం లేదు. నిత్యం కొందరు యువకులు ఐలాండ్‌లోకి చేరి కొద్దిసేపు ఇక్కడ సేదతీరుతున్నారు. నగరంలోకి ప్రజాప్రతినిధులు విచ్చేసిన సందర్భాల్లో యువకులు ఐలాండ్ చుట్టు బ్యానర్లు కడుతుంటారు. బాక్స్‌లో విద్యుత్తు సరఫరా అవుతున్న కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని యువకులు భయందోళనలకు గురవుతున్నారు. అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని కోరుతున్నారు.

- **న్యూస్‌టుడే, పట్నంబజారు**

మురుగు.. జనం బేజారు

నెహ్రూనగర్‌లో రహదారులపై మురుగు ప్రవహించడంతో సమస్యగా ఉన్నదని స్థానికులు వాపోతున్నారు. ఓ వీధి అడ్డరోడ్డు వద్ద పెద్ద కాలువకు ఇటీవల ఎత్తుగా ఇనప గ్రిల్ ఏర్పాటు చేశారు. అక్కడ వ్యర్థాలు పేరుకుపోవడం, గ్రిల్‌కు అడ్డపడటంతో మురుగు నిల్చింది. సంజీవనగర్, చేనేతకాలన మీదుగా మురుగు ప్రవాహం అధికంగా ఉన్నప్పుడు ఇక్కడ కాలువంతా నిండిపోయి రహదారుల పైకి ప్రవహించడం సమస్యగా మారింది. నిత్యం రద్దీగా ఉండే మార్గంలో రాకపోకల సమయంలో ఇబ్బందిగా ఉంటుందని వాహన చోదకులు వాపోతున్నారు. దీనికితోడు ఇళ్ల నుంచి బయటకు రావాలంటే ఇబ్బందిగా ఉంటుందని వాపోతున్నారు. మురునీటితో దుర్వాసనలు భరించలేకపోతున్నామని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి సమస్య పరిష్కరించాలని కోరుతున్నారు. - **న్యూస్‌టుడే, నెహ్రూనగర్**

జులై 23, 24 తేదీల్లో భవన నిర్మాణ కార్మికుల రాష్ట్ర మహాసభలు

మాట్లాడుతున్న రాష్ట్ర కార్యదర్శి నరసింహారావు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే : భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు పునరుద్ధరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి ఆర్వీ నరసింహారావు డిమాండ్ చేశారు. స్థానిక సీఐటీయూ కార్యాలయంలో ఆదివారం జిల్లా కమిటీ సమావేశం నిర్వహించారు. అతిథిగా హాజరైన నరసింహారావు మాట్లాడుతూ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం (సీఐటీయూ) రాష్ట్ర మహాసభలు జులై 23, 24 తేదీలలో గుంటూరులో నిర్వహిస్తున్నట్లు చెప్పారు. మేస్త్రీలు, బిల్డర్లు, కాంట్రాక్టర్లు రాష్ట్ర మహాసభలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు. సమావేశంలో జిల్లా కార్యదర్శి దండా లక్ష్మీనారాయణ, అధ్యక్షుడు లక్ష్మణరావు, నాయకులు శ్రీనివాసరావు, ముత్యాలరావు, దీవెనరావు, బాబూరావు, కోటేశ్వరరావు, ఖాసింవలి పాల్గొన్నారు.

మట్టికుప్పలు తొలగించారు

ఈనాడు కథనానికి స్పందన

నెహ్రూనగర్, న్యూస్‌టుడే: కొత్తపేట గణేశ్వరరావువీధిలో తాగునీటి పైపుల ఏర్పాటుకు రహదారిని తవ్వి గోతులు సరిగా పూడ్చకుండా వదిలేయడంతో ఇళ్ల ముందు మట్టికుప్పలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులపై 'ఈనాడు'లో ఈ నెల 9వ తేదీన 'అస్తవ్యస్తం చేసి.. అవస్థల పాల్జేసి!' శీర్షికతో కథనం ప్రచురితమయ్యింది. స్పందించిన అధికారులు సిబ్బందితో పనులు వేగవంతం చేసి రహదారి పొడవునా ఉన్న మట్టికుప్పలు, బండరాళ్లు తీసివేయించడంతో స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

పేదల ఇళ్ల నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వండి

మాట్లాడుతున్న సీపీఐ నగర కార్యదర్శి మాల్యాద్రి, పక్కన అంజిబాబు, మరియదాసు, లక్ష్మి, వెంకటేశ్వర్లు

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: పేదలకు గ్రామీణ ప్రాంతాల్లో మూడు, పట్టణ ప్రాంతాల్లో రెండు సెంట్లు స్థలం ఇచ్చి ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇవ్వాలని సీపీఐ నగర కార్యదర్శి కోట మాల్యాద్రి డిమాండ్ చేశారు. ఆదివారం కొత్తపేటలోని కార్యాలయంలో నగర నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాల్యాద్రి మాట్లాడుతూ అర్హులకు ఇంటి స్థలాలివ్వాలని కోరుతూ సీపీఐ ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీన అన్ని తహసీల్దార్ కార్యాలయాల వద్ద తలపెట్టిన ధర్నాను యుద్ధ వాతావరణం నేపథ్యంలో వాయిదా వేసినట్లు తెలిపారు. నాయకులు అంజిబాబు, మరియదాసు, లక్ష్మి, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

కంపెనీలను బ్లాక్‌లిస్టులో పెట్టాలని డిమాండ్

నల్ల బర్లీ పొగాకు పరిశీలిస్తున్న రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ప్రసాద్, జమలయ్య, రంగారెడ్డి, జగన్నాథం

గుంటూరు నేరవార్తలు, న్యూస్‌టుడే: నల్ల బర్లీ పొగాకు కొనుగోలు చేయని కంపెనీలను బ్లాక్ లిస్టులో పెట్టాలని ఏపీ రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి కేవీవీ ప్రసాద్ డిమాండ్ చేశారు. రైతు సంఘాల నాయకుల బృందం ఆదివారం పత్తిపాడు మండలంలోని కొత్త మల్లాయపాలెం, పాత మల్లాయపాలెం, తిమ్మాపురం, వట్టిచెరుకూరు మండలంలోని పల్లపాడు, సోపాడు, చమళ్లమూడి, వింజనంపాడు తదితర గ్రామాల్లో పర్యటించారు. ఆయా గ్రామాల్లోని రైతులను కలిసి నల్ల బర్లీ పొగాకు అమ్ముకోవడంలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకున్నారు. ఈసందర్భంగా ప్రసాద్‌రావు మాట్లాడుతూ బర్లీ పొగాకు కొనుగోలు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు జారీ చేసిన ఆదేశాలు పాటించని కంపెనీలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం బాధ్యత తీసుకొని ఏజెన్సీల ద్వారా గత ఏడాది చెల్లించిన ధరలకే నల్లబర్లీ పొగాకు మొత్తాన్ని కొనుగోలు చేయాలని కోరారు. రైతులను పరామర్శించినవారిలో కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి జమలయ్య, జిల్లా కార్యదర్శి జగన్నాథం, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు రంగారెడ్డి ఉన్నారు.

ఆత్రేయ కవిత్వంతో సామాజిక చైతన్యం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: చాలా మంది కవులు మనసు గురించి రాశారు..కానీ మనసును చూసినట్లు రాసిన కవి ఆత్రేయ అని సాహిత్య విశ్లేషకురాలు సిరిపురం అన్నపూర్ణ అన్నారు. గుంటూరు బ్రాడీపేట సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో ఆదివారం అమరావతి సాహితీ మిత్రులు సంస్థ నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఆత్రేయ సినీ గీతాల విశేషాలపై ప్రసంగించారు. ఆత్రేయ సినీ గీతాల్లో అనేక సామాజిక చైతన్య భావాలు, గొప్ప వేదాంత భావాలు కూడా ఉన్నాయని వివరించారు. ఆత్రేయ పాటల్లోని సాహిత్య సౌందర్యాన్ని ఆమె తెలియజేశారు. సభకు అధ్యక్షత వహించిన అమరావతి సాహితీ మిత్రులు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రావి రంగారావు మాట్లాడుతూ అత్యల్ప పదాలలో అత్యధిక సాహిత్య సౌందర్యం ప్రదర్శించిన కవి ఆత్రేయ అన్నారు. ఆత్రేయ సాహిత్యం ప్రధానంగా నాటకాల నుంచి మొదలై వందల సినిమా పాటలు, సినిమా సంభాషణలు రాసేదాకా చేరిందన్నారు. సభలో ఈ మాసం కవిగా బండ్ల సుబ్రహ్మణ్యం (మంగళగిరి) పాల్గొని పలు కవితలను వినిపించి సభను రంజింపజేశారు. పింగళి భాగ్యలక్ష్మి నిర్వహించిన కవితా పఠన కార్యక్రమంలో గడల శివప్రసాద్, దినవహి సత్యవతి, డాక్టర్ మైలవరపు లలితకుమారి, సంబరాల రమణి, ఎస్.రవికుమార్, ఆర్.కుమారస్వామి, మేడిశెట్టి సుభద్రాకృష్ణ, రేపల్లె రాజ్‌కృష్ణ, ఎ.శంకర్, డాక్టర్ టీవీ రత్నారావు, మన్నం వెంకట గురువు తదితర కవులు పాల్గొన్నారు. నిక్కచ్చి కవిత పోటీలో విజేతగా నిలిచిన మేడిశెట్టి సుభద్రాకృష్ణను, ఈ మాసం కవిగా పాల్గొన్న సుబ్రహ్మణ్యాన్ని, సిరిపురపు అన్నపూర్ణను సంస్థ పక్షాన రావి రంగారావు సత్కరించారు. నిక్కచ్చి కవిత విజేత సుభద్రా కృష్ణకు శాంతశ్రీ ట్రస్టు నుంచి నగదు బహుమతి అందజేశారు. తొలుత ఇ.చంద్రయ్య సుభాషితంతో కార్యక్రమం ప్రారంభమైంది.

బ్రిడ్జి పైనుంచి పడి యువకుడి మృతి

పట్నంబజారు, న్యూస్‌టుడే: మణిపురం బ్రిడ్జి పైనుంచి పడి యువకుడు మృతి చెందిన సంఘటన ఇది. పాతగుంటూరు పోలీసుల కథనం ప్రకారం.. ఆదివారం సాయంత్రం సుమారు 27 ఏళ్ల యువకుడు బ్రిడ్జి పైనుంచి పడ్డాడు. అతని తలకు తీవ్రగాయమైంది. స్థానికుల సమాచారంతో అక్కడికి చేరుకున్న పాతగుంటూరు పోలీసులు యువకుడు మృతి చెందినట్లు గుర్తించారు. ఈ మేరకు మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. యువకుడి వివరాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు. బిహార్‌కు చెందిన వ్యక్తిగా స్థానికులు చెప్పినట్లు పోలీసులు వివరించారు. తాగిన మత్తులో బ్రిడ్జి పైనుంచి పడిపోయ్యాడా? లేక ఆత్మహత్య చేసుకున్నాడా? అనే కోణంలో పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu

గుంటూరు పశ్చిమ

21 నుంచి వీరాంజనేయస్వామి ఆలయ ఉత్సవాలు

గుంటూరు సాంస్కృతికం: స్థానిక శ్రీనివాసరావుతోట శ్రీవీరాంజనేయస్వామి దేవస్థానంలో హనుమాన్ జయంతి మహోత్సవాలు ఈనెల 21 నుంచి ప్రారంభం కానున్నాయని ఆలయ పాలకమండలి అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం తెలిపారు. ఆదివారం దేవస్థానంలో ఆలయ కమిటీ సభ్యులు ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాలు ఆవిష్కరించారు. 21న అంకురార్పణ, 22న స్వామి వారి కల్యాణం, 23న హోమం, 24న పురవీధుల్లో స్వామి వారి రథోత్సవం, 25న సింధూర పూజ, 26న అన్న సంతర్పణ జరుగుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఆలయ కార్యదర్శి వెంకటేశ్వర్లు, కమిటీ గౌరవాధ్యక్షుడు పుప్పాల నాగయ్య, సభ్యులు పాల్గొన్నారు.

పట్టాభిపురం,న్యూస్‌టుడే: కృష్ణనగర్ రైతుబజార్‌లో ధరలు కిలో ఒక్కింటికీ రూ.ల్లో.. టమాట 14, వంగ 19, బెండ 19, పచ్చిమిర్చి 26, కాకర 40, బీర 44, క్యాబేజి 16, క్యారెట్ 31, దొండ 19, బంగాళదుంప 27, ఉల్లిపాయలు 18, గోరుచిక్కుళ్లు 34, దోస 15, సొర 18, పొట్లకాయ 24, అరటికాయ 7, చామదుంప 36, బీట్‌రూట్ 32, కీరాదోసకాయ 32, బీన్స్ 94, క్యాప్సికమ్ 59, కొత్తిమీర 25, ఆకు కూరలు 15, నిమ్మకాయలు 40, అల్లం 48, వెల్లుల్లి 98.

మేమున్నాం.. మీకు తోడుగా.. 10 AM to 1 PM

97042 53525, 80085 74897

స్పందనకు వందనం

★ ఎన్జీవో కాలనీ మెయిన్ రోడ్డు వెంట ఉన్న సైడు కాల్వలో పూడిక తీయకపోవడంతో మురుగు ముందు పారక దుర్వాసన వెదజల్లుతోంది. దోమలతో ఇబ్బంది పడుతున్నామని స్థానికులు 'మేమున్నాం.. మీకు తోడుగా' ద్వారా శానిటరీ సూపర్‌వైజర్ అంగడి రాజేష్ దృష్టికి తీసుకెళ్లారు. ఆయన పారిశుద్ధ్య సిబ్బందిని పంపి కాల్వలో పూడిక తీయించారు.

? ఏటి అగ్రహారం 11వ లైన్‌లో చైతన్యనగర్ దగ్గర సైడు కాల్వల్లో చెత్త అడ్డుపడి మురుగు ముందుకు కదలడం లేదు. ఇబ్బంది పడుతున్నాం. **- స్థానికులు, ఏటీ అగ్రహారం**

✔ పూడిక తీసేలా చర్యలు తీసుకుంటాం.

- అంగడి రాజేష్, శానిటరీ సూపర్‌వైజర్

–న్యూస్‌టుడే, ఏటి అగ్రహారం

మెలకువలు నేర్చుకుంటాం.. మెరుగ్గా రాణిస్తాం

వేసవి శిబిరంలో క్రీడాకారుల కఠోర సాధన

ఏటీ అగ్రహారం, న్యూస్‌టుడే

వేసవి సెలవుల్లో చిన్నారులు, యువత క్రీడా శిక్షణతో తమ ఉజ్వల భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్నారు. టీజేపీఎస్ కళాశాల యాజమాన్యం సహకారంతో జరుగుతున్న వేసవి క్రీడా శిక్షణ తరగతులను వీరు వినియోగించుకుంటున్నారు. ఉదయం 6 నుంచి 8 గంటల వరకు, సాయంత్రం 5 నుంచి 7 గంటల వరకు రోజూ కళాశాల వ్యాయామ అధ్యాపకులు ఆర్.శివాజీ ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. ఇందులో పాల్గొని వివిధ అంశాలపై పట్టు సాధించేలా క్రీడాకారులు నిరంతర సాధనలో నిమగ్నమయ్యారు.

వ్యాయామం చేస్తున్న క్రీడాకారులు

శిక్షణ అంశాలు.. శిబిరంలో అథ్లెటిక్స్, వాలీబాల్, రైఫిల్ షూటింగ్, కబడ్డీ, క్రికెట్ వంటి క్రీడలపై ప్రత్యేక శిక్షణ ఇస్తున్నారు. క్రీడాకారులకు అవసరమైన ప్రాథమిక నైపుణ్యాలను నేర్పిస్తున్నారు. దీంతోపాటు క్రీడాకారుడికి అవసరమైన ఫిట్‌నెస్ కోసం వ్యాయామం చేయిస్తున్నారు.

ఆటపై పట్టు సాధించేలా..

అథ్లెటిక్స్‌పై ఆసక్తితో రోజూ లాం నుంచి టీజేపీఎస్ కళాశాలకు శిక్షణ నిమిత్తం వస్తున్నాను. గతంలో వివిధ పోటీల్లో పతకాలు సాధించాను. గత నెలలో మోడర్న్ పెంటథ్లాన్ జాతీయస్థాయి సీనియర్ బాలికల విభాగం పోటీల్లో కాంస్య పతకం సాధించా. కోచ్ శివాజీ నేతృత్వంలో ఆట ఎలా ఆడాలి..ప్రత్యర్థులను ఎలా ఎదుర్కోవాలనే దానిపై మెలకువలు నేర్చుకుంటున్నా. ఈ ఆటపై మరింత పట్టు సాధించాలని భావిస్తున్నా. క్రీడా కోటాలో ఉద్యోగం సాధించడమే లక్ష్యం. **- చిట్ల డాలిని**

జాతీయ స్థాయి పతకం లక్ష్యం

ప్రస్తుతం ఇంటర్ చదువుతున్నా. చిన్నప్పటి నుంచి క్రీడలపై మక్కువతో అథ్లెటిక్స్‌లో రాణిస్తున్నాను. ఇప్పటివరకు వివిధ పతకాలు సాధించాను. నాలోని నైపుణ్యాలను మరింత మెరుగుపరచుకోవాలని శిక్షణ శిబిరానికి వసున్నా. రోజుకు నాలుగు గంటలపాటు సాధన చేస్తున్నాను. జాతీయ స్థాయిలో పతకం సాధించాలనే లక్ష్యంతో కోచ్ నేర్పించే మెలకువలు పాటిస్తూ సాధన చేస్తున్నాను. **- దానబోయిన సాయిశరణ్య**

తండ్రి ఆశయాలు సాధించాలని..



మా నాన్నకు క్రీడలంటే ఇష్టం. అప్పటి ఆర్థిక పరిస్థితుల కారణంగా ఆయన క్రీడల్లో రాణించలేకపోయారు. మానాన్న ఆశయాలను నేరవేర్చాలని లక్ష్యంగా పెట్టుకున్నా. ఈ క్రమంలోనే మోడర్న్ పెంటథ్లాన్ జాతీయస్థాయి సీనియర్ బాలికల విభాగం పోటీల్లో పాల్గొని వెండి పతకం సాధించా. మరింత పట్టు సాధించేందుకు శిక్షణ తీసుకుంటున్నా. రోజూ రన్నింగ్, షూటింగ్ అంశాల్లోనూ సాధన చేస్తున్నా. వేసవి శిక్షణ శిబిరం మాలాంటి వారికి ఎంతో ఉపయోగపడుతుంది. **- షేక్ ఫర్వీన్**

రెండు పూటలా తర్ఫీదు

రోజూ ఉదయం, సాయంత్రం రెండు పూటలా క్రీడాకారులకు శిక్షణ ఇస్తున్నాం. ప్రాథమిక నైపుణ్యాలు, అవసరమైన ఫిట్‌నెస్‌తోపాటు క్రీడాంశంలో మెలకువలు నేర్పుతున్నాం. ఈ శిక్షణకు వివిధ ప్రాంతాల క్రీడాకారులు వస్తున్నారు. ఇక్కడ నేర్చుకున్న అంశాలు రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొన్ని పతకాలు సాధించడానికి దోహదపడుతుంది. **- ఆర్.శివాజీ, వ్యాయామ అధ్యాపకులు**

తాగునీటి సరఫరాకు అంతరాయం నేడు

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: తక్కెళ్లపాడు తాగునీటి శుద్ధి ప్లాంటు వద్ద ఎయిర్‌వాల్వ్‌కు పడిన లీకులకు మరమ్మతులు చేయాల్సినందున సోమవారం సాయంత్రం పలు ప్రాంతాల్లో తాగునీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని కమిషనర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. నగరంలోని నెహ్రూనగర్, శారదాకాలనీ, వసంతరాయపురం, హెచ్‌ఎల్‌ఆర్, ఐపీడీ కాలనీ, స్తంభాలగరవు, గుజ్జనగుండ్ల, విద్యానగర్, హనుమయ్యనగర్, ఏటి.అగ్రహారం, రెడ్డిపాలెం, గోరంట్ల, అడవితక్కెళ్లపాడు, రాజీవ్ గాంధీనగర్, కోర్టు కాంపౌండ్, మిర్చియార్డు, హౌసింగ్‌బోర్డు కాలనీ, శ్యామలానగర్ పరిధిలోని రిజర్వాయర్‌లకు సాయంత్రం సరఫరా పాక్షికంగా ఉంటుందని తెలిపారు.

ప్రజాఫిర్యాదుల స్వీకరణ..

నగరపాలక సంస్థ (గుంటూరు), న్యూస్‌టుడే: స్థానిక సమస్యలు, ఫిర్యాదుల అర్జీలు స్వీకరించేందుకు సోమవారం ప్రజాఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్రమం జరుగుతుందని కమిషనర్ శ్రీనివాసులు ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా 9.30 నుంచి 10.30 వరకు డయల్ యువర్ కమిషనర్ (0863- 2224202) ఉంటుందన్నారు. తర్వాత కౌన్సిల్ హాల్‌లో ప్రజల నుంచి అర్జీల స్వీకరణ ఉంటుందని పేర్కొన్నారు.

ఎన్నికల హామీలన్నీ అమలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యాన్ని కల్పిస్తూ సీఎం చంద్రబాబునాయుడు తీసుకున్న నిర్ణయాన్ని స్వాగతిస్తున్నట్లు తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ కత్తెర సురేష్‌కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను వరుస క్రమంలో అమలు చేస్తుందని తెలిపారు. ఇప్పటికే రూ.4 వేల పింఛను, ఉచిత గ్యాస్ పథకం, అన్నక్యాంటీన్లు అమలులో ఉన్నాయన్నారు. జూన్ నెలలో రైతులకు అన్నదాత సుఖీభవ, విద్యార్థులకు తల్లికి వందనం పథకాల అమలుకు ప్రణాళికలు సిద్ధం చేసినట్లు తెలిపారు.

వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఏటుకూరు(ప్రత్తిపాడు), న్యూస్‌టుడే: ఏటుకూరు జాతీయ రహదారి వెంట ఉన్న 79 అడుగుల శ్రీఅభయాంజనేయ స్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలను ఆదివారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు రాజ కుమార్‌శర్మ ఆధ్వర్యంలో హోమాలు, కలశ అభిషేకాలు నిర్వహించారు. ఆంజనేయస్వామి ప్రత్యేక అలంకరణలో ఆకట్టుకున్నారు. ఆలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బండారు సాంబశివరావు ఏర్పాట్లను పర్యవేక్షించారు. హనుమ దీక్షాపరులు, భక్తులు పాల్గొన్నారు.

అమ్మవారికి ప్రత్యేక పూజలు

పెదనందిపాడు: పెదనందిపాడులో పోలేరమ్మ తిరునాళ్లలో భాగంగా ఆదివారం ఆలయ కమిటీ, గ్రామస్థుల ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

విశ్వకర్మే పరబ్రహ్మం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: విశ్వకర్మే పరబ్రహ్మమని ఆచార్య చంద్రపాటి నాగవరప్రసాద్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ దేశీయ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో స్థానిక సీతారాంనగర్ వికాస తరంగిణి సేవా భవనంలో జరిగిన మేధోమథన సదస్సులో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సనాతన ధర్మంలో పరమాత్మ ఎవరు, విశ్వబ్రాహ్మణులు, విశ్వకర్మల మూలాలు, ప్రపంచ నాగరికతలో విశ్వకర్మల పాత్ర తదితర అంశాలపై సదస్సు నిర్వహించారు. తొలుత అద్దంకి పూర్ణిమ హరీష్ దంపతులు విశ్వకర్మ యజ్ఞం నిర్వహించారు. సదస్సుకు దేశీయ విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షుడు కందుకూరి శ్రీనివాస సుధాకర్ బాబు అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆచార్య నాగవరప్రసాద్ మాట్లాడుతూ రుగ్వేదంలో సృష్టి, స్థితి, లయతో కూడిన పారమార్థిక విశ్వమంతా విశ్వకర్మతోనే ముడిపడి ఉందన్నారు. విశ్వకర్మను పూజించడం అంటే సమస్త దేవతలు, పంచభూతాలను పూజించడంతో సమానమని చెప్పారు. ధర్మపీఠం రాష్ట్ర సంచాలకుడు రామలక్ష్మణాచార్యులు విశ్వకర్మల ప్రాశస్త్యాన్ని, ప్రభావాన్ని చాటి చెప్పే వైశ్వకరణ భాష్యాన్ని త్వరలో వెలువరించబోతున్నామని చెప్పారు. అనంతరం ఆచార్య వరప్రసాద్‌ను సేవా సంఘం ప్రతినిధులు సత్కరించారు. కార్యక్రమంలో సేవా సంఘం ప్రధాన కార్యదర్శి జంపని రాధాకృష్ణమూర్తి, కేవీస్వీ ప్రసాద్, ముళ్లపూడి రాజా తదితరులు పాల్గొన్నారు.

ఆచార్య చంద్రపాటి నాగవరప్రసాద్‌ను సత్కరిస్తున్న నిర్వాహకులు

మహానాడు తర్వాత రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: మహానాడులో ముఖ్యమంత్రి చంద్రబాబు చేసే దిశానిర్దేశంతో రాష్ట్రంలో అభివృద్ధి పరుగులు పెడుతుందని ప్రత్తిపాడు ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు పేర్కొన్నారు. తెదేపా జిల్లా కార్యాలయంలో ప్రత్తిపాడు నియోజకవర్గ మినీ మహానాడు జరిగింది. ఎమ్మెల్యే రామాంజనేయులు మాట్లాడుతూ అయిదు సంవత్సరాల వైకాపా అరాచక పాలన నుంచి విముక్తి కల్పించిన ప్రజలకు అభివృద్ధి ఫలాలు అందించేందుకు చంద్రబాబు అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి అహర్నిశలు శ్రమిస్తున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా అభివృద్ధి పనులు ముమ్మరంగా జరుగుతున్నాయి. ప్రత్తిపాడు నియోజకవర్గంలోని అయిదు మండలాలతోపాటు గుంటూరు కార్పొరేషన్ పరిధిలోని విలీన గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టాం. యువతకు 20 లక్షల ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చంద్రబాబు ప్రణాళిక రూపొందించుకుని అందుకు అనుగుణంగా ముందుకు సాగుతున్నారన్నారు. ఈనెల 27, 28, 29 తేదీల్లో కడప గడపలో జరిగే మహానాడుకు వేలాదిగా తెదేపా నాయకులు, కార్యకర్తలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పరిశీలకురాలు భీమినేని వందనాదేవి, తెదేపా నాయకులు కొల్లా వీరయ్య చౌదరి, గింజుపల్లి వెంకటేశ్వరరావు, కల్లూరి శ్రీనివాసరావు, నక్కల అగస్టీన్, జంపని హనుమంతురావు, తాతిరెడ్డి లక్ష్మారెడ్డి, ఇమ్మడి మల్లికార్జునరావు, మన్నవ పూర్ణచంద్రరావు, నువ్వుల సునీల్, గింజుపల్లి శివరాంప్రసాద్, నల్లపనేని విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్యే బూర్ల రామాంజనేయులు

మూణ్నాళ్ల ముచ్చటే..!

పట్టాభిపురం, న్యూస్‌టుడే: గార్డెన్స్ ట్రాఫిక్ సిగ్నల్స్ సెంటర్ వద్ద ఏర్పాటు చేసిన పచ్చని తెరలు గాలివానకు అప్పుడే పాడైపోయాయి. సిగ్నల్స్ వద్ద వాహనచోదకులు ఎండలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఇనుప పైపులు ఏర్పాటు చేసి పైకప్పుగా పచ్చని తెరలు ఏర్పాటు చేశారు. వారం రోజులు కూడా గడవకుండానే అవి గాలి వానకు పాడైపోయాయి. సరిగ్గా వాటిని అమర్చకపోవడంతో ఈ పరిస్థితి దాపురించింది. ఆదివారం పెట్రోల్ బంకుల రోడ్డులో గ్రీన్ తెర ఊడి రోడ్డుకు అడ్డంగా పడడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు.

రహదారికి అడ్డంగా గ్రీన్ తెర ఇలా..

పాఠశాల గేటు వద్ద వ్యర్థాల కుప్పలు

కలెక్టరేట్, న్యూస్‌టుడే: అరండల్‌పేట పిచ్చుకలగుంట పక్కనే ఉన్న నాయుడు హైస్కూల్ గేటు వద్ద చెత్తాచెదారం కుప్పలుగా పేరుకుపోతోంది. స్థానికంగా నగరపాలక సంస్థ సిబ్బంది ఇంటింటా చెత్త సేకరణ చేపడుతున్నా..ప్రజలు కుప్పలుగా తెచ్చి చెత్త, వ్యర్థాలను స్కూల్ గేటు వద్ద పోస్తున్నారు. ఆ చెత్త గాలికి పాఠశాల ఆవరణలోకి వెళుతోంది. ఇప్పటికైనా నగరపాలక సంస్థ అధికారులు స్పందించి చెత్తను స్కూల్ గేటు వద్ద వేయకుండా చూడాలని పలువురు కోరుతున్నారు.

ఆ రహదారికి మహర్దశ

పార్కింగ్ టైల్స్.. పచ్చదనంతో తీర్చిదిద్దనున్న యంత్రాంగం

పట్టాభిపురం, న్యూస్‌టుడే

గత అయిదేళ్ల వైకాపా పాలనలో అధ్వానంగా ఉన్న ఆ రోడ్డుపై రాకపోకలకు ప్రజలు అష్టకష్టాలు పడ్డారు. పక్కనే ఉన్న దారిని సిమెంట్ రోడ్డుగా అభివృద్ధి చేసి..దీనిని మాత్రం వదిలేశారు. ఈ మార్గం దుస్థితిపై ఈనాడులో పలు కథనాలు ప్రచురితమయ్యాయి. ఎట్టకేలకు ఆ రోడ్డుకు మహర్దశ పట్టింది. ఈ మార్గానికి నిధులు మంజూరై.. టెండర్ ప్రక్రియ పూర్తయి డ్రెయిన్లు, రోడ్డు అభివృద్ధికి శ్రీకారం చుట్టారు. ప్రస్తుతం ఈ పనులు ముమ్మరంగా సాగుతున్నాయి.

అన్నివిధాలా మంచిది..

కృష్ణనగర్ గీతాంజలి అపార్టుమెంటు రహదారికి ఇరువైపులా డ్రెయిన్ల నిర్మాణం, సిమెంట్ రోడ్డు అభివృద్ధికి రూ.35 లక్షల వరకు మంజూరయ్యాయి. రెండు వైపులా పార్కింగ్ టైల్స్ ఏర్పాటుకు మరో రూ.5 లక్షలు వెచ్చించనున్నారు. ఈ రహదారి వెడల్పు 36 అడుగులకు పైగా ఉంది. ఇందులో డ్రెయిన్ల నిర్మాణంతోపాటు 18 అడుగుల వరకు సిమెంట్ రోడ్డు నిర్మిస్తున్నారు. ఇరువైపులా పార్కింగ్ టైల్స్ ఏర్పాటు చేయడంతోపాటు మొక్కలు పెట్టి పచ్చదనంతో తీర్చిదిద్దనున్నారు. ఇందులో స్థానికులు కూడా ముందుకు వస్తున్నారు. ఇలా చేయడం వల్ల వర్షపునీరు భూమిలోకి ఇంకి భూగర్భ జలాలు పెరిగే అవకాశం ఉంటుంది. మంచినీటి పైపులైన్లకు లీకేజీలు పడినా, కుళాయి కనెక్షన్ కావాలన్నా రోడ్డు తవ్వే అవసరం ఉండదు. వర్షపునీరు నిలబడక పోవడం వల్ల రోడ్డు మన్నికతోపాటు త్వరగా పాడైపోకుండా ఉంటుంది. నగరంలో నిర్మించే పలు రహదార్లకు ఈ విధానం అవలంబిస్తే గుంటూరుకు సిటీలుక్ రావడంతోపాటు పచ్చదనం పెరుగుతుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఇకపై ఆదిశగా నగరపాలక సంస్థ పాలకవర్గం, అధికార యంత్రాంగం ఆలోచనలు చేస్తే బాగుంటుందని సూచిస్తున్నారు.

కృష్ణనగర్‌లో నిర్మిస్తున్న రహదారి

ఆయుర్వేదానికి ఆదరణ

గుంటూరు వైద్యం, న్యూస్‌టుడే: మారుతున్న కాలంతోపాటు ఆయుర్వేదానికి ప్రస్తుతం ఆదరణ పెరుగుతోందని ఆయుర్వేద వైద్యులు నాగేంద్ర తెలిపారు. స్థానిక అరండల్‌పేటలోని అవగాహన సంస్థలో ఆదివారం నిర్వహించిన ఆరోగ్య సభలో నాగేంద్ర మాట్లాడుతూ అనేక ఆరోగ్య సమస్యలకు ఈ భారతీయ సంప్రదాయ వైద్యం చక్కగా పనిచేస్తుందన్న నమ్మకం ప్రజల్లో అధికమవుతోందన్నారు. ఆధునిక వైద్య విధానాలు మనిషికి వచ్చిన జబ్బును తగ్గించడంపై దృష్టి సారిస్తాయన్నారు. ఆయుర్వేదం వ్యాధిని నివారించడంతోపాటు రోగ నిరోధక వ్యవస్థను పెంచడానికి అధిక ప్రాధాన్యం ఇస్తుందన్నారు. సమావేశంలో అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డితోపాటు పలువురు సభ్యులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న నాగేంద్ర

ఆత్రేయ కవిత్వంలో సాహిత్య సౌందర్యం

గుంటూరు సాంస్కృతికం, న్యూస్‌టుడే: చాలా మంది కవులు మనసు గురించి రాశారు..కానీ మనసును చూసినట్లు రాసిన కవి ఆత్రేయ అని సాహిత్య విశ్లేషకురాలు సిరిపురం అన్నపూర్ణ అన్నారు. గుంటూరు బ్రాడీపేట సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో ఆదివారం అమరావతి సాహితీ మిత్రులు సంస్థ నిర్వహించిన సాహిత్య కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొని ఆత్రేయ సినీ గీతాల విశేషాలపై ప్రసంగించారు. ఆత్రేయ సినీ గీతాల్లో అనేక సామాజిక చైతన్య భావాలు, గొప్ప వేదాంత భావాలు కూడా ఉన్నాయని వివరించారు. ఆత్రేయ పాటల్లోని సాహిత్య సౌందర్యాన్ని ఆమె తెలియజేశారు. సభకు అధ్యక్షత వహించిన అమరావతి సాహితీ మిత్రులు సంస్థ అధ్యక్షుడు డాక్టర్ రావి రంగారావు మాట్లాడుతూ అత్యల్ప పదాలలో అత్యధిక సాహిత్య సౌందర్యం ప్రదర్శించిన కవి ఆత్రేయ అన్నారు. ఆత్రేయ సాహిత్యం ప్రధానంగా నాటకాల నుంచి మొదలై వందల సినిమా పాటలు, సినిమా సంభాషణలు రాసేదాకా చేరిందన్నారు. సభలో ఈ మాసం కవిగా బండ్ల సుబ్రహ్మణ్యం (మంగళగిరి) పాల్గొని పలు కవితలను వినిపించి సభను రంజింపజేశారు. పింగళి భాగ్యలక్ష్మి నిర్వహించిన కవితా పఠన కార్యక్రమంలో గడల శివప్రసాద్, దినవహి సత్యవతి, డాక్టర్ మైలవరపు లలితకుమారి, సంబరాల రమణి, ఎస్.రవికుమార్, ఆర్.కుమార స్వామి, మేడిశెట్టి సుభద్రాకృష్ణ, రేపల్లె రాజ్ కృష్ణ, ఎ.శంకర్, డాక్టర్ టీవీ రత్నారావు, మన్నం వెంకట గురువు తదితర కవులు పాల్గొన్నారు. నిక్కచ్చి కవిత పోటీలో విజేతగా నిలిచిన మేడిశెట్టి సుభద్రాకృష్ణను, ఈ మాసం కవిగా పాల్గొన్న సుబ్రహ్మణ్యాన్ని, సిరిపురపు అన్నపూర్ణను సంస్థ పక్షాన రావి రంగారావు సత్కరించారు. నిక్కచ్చి కవిత విజేత సుభద్రా కృష్ణకు శాంతశ్రీ ట్రస్టు నుంచి నగదు బహుమతి అందజేశారు. తొలుత ఇ.చంద్రయ్య సుభాషితంతో కార్యక్రమం ప్రారంభమైంది.

విజేతలు, అతిథులను సత్కరించిన రావి రంగా రావు

రహదారిని ముంచెత్తిన మురుగు

పట్టాభిపురం, న్యూస్‌టుడే

గార్డెన్స్ పెట్రోలు బంకుల రహదారిలో మురుగు, వర్షపునీరు పొంగిపొర్లడంతో ప్రజలు అవస్థలు పడ్డారు. చిన్నపాటి వర్షానికే మురుగునీరు ఈ రహదారిపై చేరుకుని వాగును తలపిస్తోంది.

డ్రెయిన్లను ఆక్రమించడంతోనే..

ఇటీవల కాలంలో ఈ దారిలో హోటళ్లు, ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లు ఇబ్బడిముబ్బడిగా వెలిశాయి. ఎవరికి వారు ఇష్టం వచ్చినట్లు డ్రెయిన్లను ఆక్రమించేసి ర్యాంపులు నిర్మించారు. దీంతో వర్షంనీరు వెళ్లే దారి సరిగ్గా లేక ఈ దుస్థితి తలెత్తుతోంది. పారిశుద్ధ్య సిబ్బంది పూడిక తొలగించేందుకు కూడా వీల్లేకుండా పోతోంది. కాల్వలు చిన్నవిగా ఉండడం కూడా సమస్యకు కారణం. చర్యలు తీసుకోవాల్సిన నగరపాలక సంస్థ ఉన్నతాధికారులు ఆపని చేయకుండా నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారు. రోడ్డు మీద పడిన వర్షం నీరు డ్రెయినేజీలోకి వెళ్లే దారి లేకపోవడంతోపాటు సైడు కాల్వల్లో వ్యర్థాలు అడ్డు పడటం వల్ల మురుగు నీటి సమస్య ఉత్పన్నమవుతోంది. రింగ్‌రోడ్డు, గార్డెన్స్ రహదారికి అనుసంధాన మార్గం కావడంతో వేలాది వాహనాలు రాకపోకలతో రద్దీగా ఉంటుంది. మురుగునీరు పొంగి పొర్లడంతో వాహనచోదకులు ఇబ్బందులు పడ్డారు. ఉన్నతాధికారులు స్పందించి డ్రెయినేజీపై ఆక్రమణలను తొలగించడంతోపాటు ర్యాంపులను ఏర్పాటు చేసిన హోటళ్ల నిర్వాహకులపై చర్యలు తీసుకుని మురుగునీటి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

గార్డెన్స్ పెట్రోల్ బంకుల రహదారిలో ఇలా..

దాడి ఘటనపై కేసు

పట్టాభిపురం, న్యూస్‌టుడే: ఒక మహిళపై దాడి చేసిన ముగ్గురిపై పట్టాభిపురం ఠాణాలో కేసు నమోదైంది. శ్యామలనగర్‌కు చెందిన అణ్ణమ్మ తన ఫ్రిజ్‌ను రిపేర్ నిమిత్తం చంద్రశేఖర్‌కు ఇచ్చారు. ఆయన మరమ్మతులు చేసి ఇవ్వకపోవడంతో ఎన్నాళ్లు ఉంచుతారని ఆమె ప్రశ్నించారు. దీంతో ఇరువురు మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. దీంతో చంద్రశేఖర్, నితిన్, వంశీ ఆమెపై దాడికి పాల్పడ్డారు. అణ్ణమ్మ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

(c) eenadu